## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 4, ఆగష్టు 2023 | 16 పేజీలు


ఎన్నికలు సమీపిస్తున్న వేళ...

# సంక్షేమ పథకాల జోరు పెంచిన ప్రభుత్వం

- రుణమాఫీ ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న రైతులు
- సీఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయం సమీపిస్తుంది. రాజకీయ పక్షాల్లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొని అధికారం హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ రాజకీయ పక్షాలు ఈ మేరకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఎన్నికలకు ఇప్పటి నుండే సమాయాత్తమవుతున్నారు. జరగబోయే ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో ఇప్పటి నుండే ఎన్నికల మేనిఫెస్టోలతో రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వెళ్తున్నాయి. ఆయా పార్టీలకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారడంతో

వివరాలు 2 లో..



## నాగారం ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి

- మృతుల కుటుంబాలకు పక్కా ఇళ్లు
- ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు పరిహారం



16లో...

## ఇంటి గోడ కూలి ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు




2లో...

నాగారం 03 ప్రభాతవార్త : నాగారం మండల కేంద్రంలో ఇంటి గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శీలం రాములు(90), శీలం రాములమ్మ(70), శీలం శ్రీను(35) బుధవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంటి మధ్య గోడ పూర్తిగా కూలి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కరెంట్ బిల్లు వసూలు కోసం వెళ్లిన కరెంట్ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న

# అరచేతిలో పాఠాలు

- దీక్ష యాప్‌లో అందుబాటులో ప్రతి పాఠం
- అన్ని తరగతుల సబ్జెక్టులు యాప్‌లో నిక్షిప్తం

ప్రభాతవార్త-నల్లగొండ : తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు సరిగా అర్థం కాని విద్యార్థులకు, పాఠశాలలకు వెళ్లని వారు మరోసారి పాఠాలు వినడం కుదరదు. అలాంటివారి కోసమే ఆన్‌లైన్‌లో దీక్ష అప్లికేషన్ అందుబాటులో ఉంది. ప్రతి పాఠ్యపుస్తకం మీద అలాగే ప్రతి పాఠం పక్కన క్యూఆర్‌కోడ్ ఉంటుంది. ఆ కోడ్‌ను చరవాణిలో దీక్ష అప్లికేషన్‌ని డౌన్‌లోడ్ చేసి, అందులో స్కాన్ చేస్తే వారికి కావాల్సిన పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని తరగతులవి..




2లో...










# ఎన్నికలు సమీపిస్తున్న వేళ...

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వాగ్దానాలతో ప్రజల ముందుకు వెళ్లి ఓటర్లకు గాలం వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ కూడా సంక్షేమ పథకాల జోరు పెంచింది. 2014 నుండి నేటి వరకు ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు ప్రజలకు వివరిస్తూనే మరో వైపు సంక్షేమ పథకాల జోరు పెంచి వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతున్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలు మరువరని, సంక్షేమ పథకాలతో ఎంతో మంది లబ్ది పొందినందున బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మూడోసారి ఆశీర ్వదించి ఆదరిస్తారని అధికార పగ్గాలు అప్పగిస్తారనే విశ్వాసంతో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో బిసిల్లోని 14 కులాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఎన్నికల్లో ఆయా కులాల ఓట్లు రాబట్టుకునేందుకు పక్కా ప్రణాళికతో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది. అదే విధంగా ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. విఆర్ఎలను ప్రభుత ్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్వీస్ క్రమబద్ధీకరించి వివిధ శాఖల్లో సర్దుబాటు చర్యలు చేపట్టింది. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతుంది. రెండవ విడత గొర్రెల పంపిణీ జరుగుతుంది. మద్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతన ం పెంచారు. గృహలక్ష్మి పథకం అమలు చేస్తున్నారు. ఆర్టిసి కార్మికులను ప్రభుత ్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దూరదృష్టితో ఆలోచించిన కెసిఆర్ రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత నాలుగైదు సంవత్సరాలుగా రుణమాఫీకై ఎదురుచూస్తున్న రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. కెసిఆర్ ఇచ్చిన హామీ నిలుపుకున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. రుణమాఫీకి గాను రూ. 19 వేల కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారడానికి రైతులు కారణమైనందున లక్ష రూపాయలు మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో కెసిఆర్ ఫ్లెక్సీలకు పార్టీ శ్రేణులు క్షీరాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట, నూతనకల్, పెన్‌పహాడ్, మోతె, మద్దిరాల, జాజిరెడ్డిగూడెం, అనంతగిరి, మునగాల, నడిగూడెం, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి తదితర మండలాల్లో పెద్ద ఎత్తున క్షీరాభిషేక కార్యక్రమాలు చేపట్టి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 3 నుండే లక్ష రూపాయల రుణమాఫీ అమలులోకి రానుంది. కరోనా, కేంద్రం వైఖరితో రుణమాఫీ కార్యక్రమం అమలు ఆలస్యమైందని బిఆర్ఎస్ నాయకులు







అంటున్నారు. విడతల వారీగా రూ. 19 వేల కోట్ల మాఫీ చేయనున్నట్లు 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి గావించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సాధికారత సాధించేంత వరకు వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని రైతు సంక్షేమ ప్రభుత్వంగా అందరి ప్రశంసలను పొందుతామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది రైతులకు రుణమాఫీ ద్వారా ప్రయోజనం కలుగుతుందని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. రుణమాఫీని అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు గురువారం హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో వారు సీఎంను కలిశారు. ముఖ్యమ ంత్రి ఇచ్చిన హామీని నిలుపుకున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. లక్షలాది మంది రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# అరచేతిలో పాఠాలు

మొదటి పేజీ తరువాయి

కరోనా విపత్కర పరిస్థితుల్లో పాఠశాలలను మూసివేయడంతో చాలా వరకు ఆన్‌లైన్‌లో తరగతులను నిర్వహించారు. ఆసమయంలో ప్రభుత్వం దీక్ష అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. అందులో 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు అన్ని సబ్జెక్టుల పుస్తకాలు, పాఠాలను తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో పొందుపరిచారు. విద్యార్థులు అర్థం కాని పాఠాలను పాఠ్యపుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మొత్తం పుస్తకం వస్తుంది. లేదంటే కేవలం అర్థం కాని పాఠాన్ని మాత్రమే వినాలంటే ప్రతి పాఠం ప్రారంభంలో క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానిని స్కాన్ చేయడం ద్వారా పాఠం వీడియోల రూపంలో ప్రసారమవుతుంది. గతంలో కొన్ని తరగతులకు, కొని పాఠాలు మాత్రమే దీక్ష యాప్‌లో ఉండగా, ప్రస్తుతం అన్ని తరగతుల్లో అలాగే అన్ని సబ్జెక్టుల్లో అన్ని పాఠాలను దీక్ష యాప్‌లో పొందుపరిచారు.

విద్యార్థులకు దీక్ష యాప్ చక్కగా ఉపయోగపడుతుంది...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీక్ష యాప్‌తో విద్యార్థులకు పాఠాలు అరచేతిలో ఉంటున్నాయని ఉపాధ్యాయులు అంటున్నారు. విద్యార్థులు పాఠశాలకు రాని సమయంలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు అర్థంకాక ఇబ్బందులు పడేవారు. అలాగే పాఠాలు అర్థం కాని వారు దీక్ష యాప్‌లో క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి కావాల్సిన పాఠాలను వీడియోల రూపంలో వింటున్నారు. విద్యార్థులకు దీక్ష యాప్ చక్కగా ఉపయోగపడుతుంది.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**అడ్డగూడూరు 03 ప్రభాతవార్త**

రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించడంతో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో ఛైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, నాయకులు జనార్ధన్‌రెడ్డి, దేవగిరి, రవి, విద్యాసాగర్, పరమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి గోడ కూలి కుటుంబంలో ముగ్గురు మృతి

మొదటి పేజీ తరువాయి

సిఐ శివశంకర్, ఎస్ఐ ముత్తయ్యలు స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య పంచనామా నిర్వహించి ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి గోడలు నాని ఇల్లు కూలి ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడు శ్రీనుకు ఇద్దరు కుమారులు ఒక కూతురు భార్య ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి తండ్రి కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జాజిరెడ్డిగూడెం 03 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల కోసం రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో గురువారం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, గంగయ్య, రామలింగయ్య, సైదులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యం బాలింతకు తీవ్ర అనారోగ్యం

**హాస్పిటల్ ముందు బాధితుల ధర్నా**

**బాధితురాలు మెరుగైన చికిత్స కొరకు ఎనిమిది లక్షల ఖర్చు చేసిన బంధువులు**

నాగార్జునసాగర్, ఆగస్టు 3, ప్రభాతవార్త: కమల నెహ్రూ హాస్పిటల్ నందు గురువారం పైలాన్ కాలనీకి చెందిన వై.తబిత (26) గర్భిణీ ప్రసవం కొరకు జులై 7నాడు హాస్పిటల్‌లో చేరిన మహిళకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ అనంతరం వారం రోజుల తర్వాత డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్ళిన రెండు రోజుల తర్వాత ఆమెకు వాంతులు తీవ్రమైన జ్వరం రావడంతో హాస్పిటల్ డాక్టర్లను సంప్రదించారు. మెరుగైన వైద్యం కొరకు వేరే హాస్పిటల్‌కు తీసుకెళ్ళమని సూచించారు. దీంతో డాక్టర్ల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది అని బాధితులు ఆరోపిస్తున్నారు. గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేయగా ఆమెకు వైద్యులు చేసిన నిర్లక్ష్యం వలన ఇబ్బంది కలిగిందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉన్నదని మాలాంటి పేదవారికి ఇలాంటి సంఘటనలు జరిగితే తట్టుకోవడం ఇబ్బంది అవుతుందని వారన్నారు. ధర్నా చేస్తున్న వారిని స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ సిఐంగా భానుప్రసాద్ నాయక్‌తో మాట్లాడి ఈ విషయంపై డిఎంహెచ్ఓ ద్వారా న్యాయం చేపిస్తామని సర్ధిచెప్పి ధర్నాని విరమింపచేశారు.



# నారు మళ్లల్లో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాబిషేకం

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** రైతులకు పంట రుణాలను మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నారాయణపురంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి నారు మళ్లల్లో ఆయన చిరత పటానికి రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.



# నులిపురుగల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*మాడ్గులపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త*

1 నుంచి 19ఏళ్ల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసి జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎస్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో జాతీయ నులిపురుగుల నివారణ 2023 కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3 నుంచి 10వరకు నిర్వహించే మాన్ ఆఫ్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని 1 నుంచి 2 ఏళ్ల పిల్లలకు అల్బెండజోల్ సగం మాత్రను, 4 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రమే చెంచలో పొడిచేసి నీళ్లలో కలిపి త్రాగించడం జరుగుతుందన్నారు. 19ఏళ్ల పిల్లలు పూర్తి మాత్ర నమిలి చప్పరించి మింగిన తరువాత నీరు త్రాగించాలని ఆయన సూచించారు. మాత్ర మింగిన తర్వాత ఎలాంటి దుష్పరిమాణాలు ఎదురైన తక్షణమే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారి తెలియజేసి, పరిస్థితి విషమంగా ఉన్నట్లయితే 108 వాహనంలో దగ్గరలో ప్రభుత్వాసుపత్రికి తరలించాలన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను ఆహారం తీసుకున్న తర్వాత మాత్రమే మింగించాలన్నారు. ఇంటిదగ్గర మాత్ర వేసుకొనుటకు, ఖాళీ కడుపుతో ఉన్నవారికి మాత్రలను ఇవ్వకూడదని ఆయన



అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు సంబంధిత ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రంలో ఆంగన్వాడీ టీచర్లు మాత్రలను మింగించాలన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని మండలంలో నూరుశాతం విజయవంతంగా విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యోగేశ్వరరావు, హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్, మహ్మద్ ఫయాజుద్దీన్, ఆరోగ్య సహాయకుడు వెంకట్‌రెడ్డి, ఆశావర్కర్లు, గణిత తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రైతు బాంధవుడు

## - చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన పార్టీ శ్రేణులు

*మునుగోడు ఆగస్ట్ 3 ప్రభాతవార్త*

రైతు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో రైతాంగం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు, టపాకులు పేల్చి సంబరాలు చేశారు. రైతు బాంధవుడు కెసిఆర్ జయహో అంటూ హర్షిస్తూ నినాదాలు చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గతంలో మాఫీ చేసిన రూ.19వేల కోట్లకు అదనంగా రూ.లక్ష రుణమాఫీని సిఎం కెసిఆర్ ప్రకటించి కర్షక లోకానికి ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విదంగారైతుబందు, రైతుబీమా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత ్వం తమదేనన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులు సాగు నీరు, విద్యుత్, విత్తనాలు, ఎరువులులేక ఆత్మహత్యలు చేసుకున్నారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతాంగానికి అవసరమైన సాగునీరు, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో మండల అధ ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, ఎంపిపి స్వామియాదవ్, జాజుల అంజయ్యగౌడ్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, బొజ్జశ్రీను, యడవెల్లి సురేష్, ఈద శరత్‌బాబు, రవిరాల కుమారస్వామి, పాలగోని సైదులు, జీడిమడ్ల జలంధర్, ఎరుకొండ నాగరాజు, పగిల్ల జానయ్య,



బొయపర్తి సైదులు, సురేందర్, సింగం సైదులు, ఎరుకొండ విజయ్,పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

*చిట్యాల రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని మండల వైస్ ఎంపిపి మర్ల అలివేలు రాంరెడ్డి, ఆరెగూడెం సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నేరడ, చిన్నకాపర్తి, ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, కిషోర బాలికలు, గర్భిణీలతో కలిసి అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. గర్భిణీ, బాలింతలు, చిన్నారులతో సమావేశమై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపించడం వలన వ్యాధి నిరోధకంగా పనిచేస్తుందని, తరువాత ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. 7వ నెల నుండి అనుబంధ పోషకాహారం అందించాలని తెలిపారు. తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవన్నారు. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుండి పోషక విలువలతో ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు, కిషోర బాలికలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు కె. ఉదయ, ఎఎన్‌ఎంలు మాధవీలత, లక్ష్మి, విజయ, అండాలు, అంగన్‌వాడీ టీచర్లు లింగమ్మ, హేమలత, అలివేలు మంగమ్మ, సుజాత, జ్యోతి, నాగరాణి, నవనీత, కవిత, గీత, ఆశా కార్యకర్తలు షేక్ మున్నీసా, ఆవుల సునీత, సైదమ్మ, నాగమణి, వాణి, చంద్రకళ, అండాలు, మమత, ఆయాలు, తల్లులు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండలంలోని బృందావనపురం, వల్లాపురం, తెల్లబెల్లి గ్రామాల్లో గురువారం ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ శిబిరాలను ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. రైతులు గ్రామాల్లో శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 54 ఆవులు, 340 గేదెలకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి అఖిల తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, ఎంపిటిసి గోలి సునీత వెంకటేశ్వర్లు, సిరిపురం పశు వైద్యాధికారి రవికుమార్, సిబ్బంది రాహుల్, మహేష్, గోవర్ధన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ మంజూరుకు డిమాండ్

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*



మండలంలోని వల్లాపురం గ్రామంలో ముస్లిం మైనార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ముస్లిం మైనార్టీ మండల కమిటీ అధ్యక్షుడు షేక్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ షాదీముబారక్ చెక్కులను అందజేయాలని కోరారు. రెండేళ్లుగా బడ్జెట్ లేదంటూ చెక్కులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు మిషను ్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. మైనార్టీ నిరుపేదలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఇస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించగా ధరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవా కేంద్రాలకు వెళ్లగా సైట్ రావడం లేదన్నారు. ఈ విషయమై అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా అజ్మీర రమేష్

*పెద్దవూర, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



పెద్దవూర మండల నూతన ఎస్ఐగా అజ్మీర రమేష్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బదిలీపై నేరెడుచర్ల వెళ్లడంతో నల్లగొండ విఆర్ నుండి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భదత్రల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు.

# చండూరు బస్టాండ్ ఆకస్మిక తనిఖీ

*చండూరు,3ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని తెలంగాణ ఆర్టీసి బస్టాండ్‌ను నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్టాండ్ ప్రహరీగోడ నిర్మాణం చేయాలని ,బస్టాండ్‌లోపల సిసి రోడ్డు నిర్మాణంకోసం నిధులు మంజూరు చేశామని ,ఖాళీ ప్రదేశాన్ని వ్యాపార సముదాయం నిర్మాణం కోసం ర లీజ్‌కి ఇవ్వడానికి అవకాశం కల్పిస్తున్నామనివ్యాపారస్తులు ముందుకు వచ్చి లీజుకు తీసుకోవచ్చని ఆమె తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధికారులు లావణ్య, నామను వెంకటేశం, చండూరు కంట్రోలర్ ఈఎస్ రెడ్డి, ,డ్రైవర్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసేవారిని సహించేది లేదు

## .....పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి

*దేవరకొండ,3ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రతిపక్ష పార్టీలనుండి వెన్ని విమర్శలు ఎదురైనా దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నఎమ్మెల్యే రవీంద్రకుమార్‌పై బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులను సహించేది లేదని పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అభిమానులను ,ప్రజలను గందరగోళంలో నెట్టివేస్తూ పార్టీకి తీవ్ర నష్ట కలిగిస్తున్నారని అన్నారు. సోషల్‌మీడియా ద్వారా చిల్లరపోస్టులు పెడుతూ పార్టీపై గౌరవం లేకుండా పార్టీకి కట్టుబడి పనిచేసేవారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేవారిని సైతం భయాందోళకు గురి చేస్తున్నారని ఇటువంటి వాళ్లను గుర్తించి పార్టీ చర్యలు తీసుకోనిఎడల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు.బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధికి నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా కృషి చేస్తున్న సమయంలో ఇటువంటివారు చేసే పనులు అరికట్టకపోతే పార్టీ మనుగడ కష్టం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్‌లు వెలుగూరి వల్లపురెడ్డి,మాధవరం శ్రీనివాస్‌రావు, ముక్కమల బాలయ్య, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్, గౌని సత్యనారాయణ, పల్లె పర్వతాలు, తదితరులు ఉన్నారు.

# అదనపు కలెక్టర్‌ను కలిసిన కేశవులు

*నల్లగొండ ఆగస్ట్ 3 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల నూతన అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ హేమంత్ కేశవుని గురువారం సమాచార హకు ్క పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా పుష ్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూటిపల్లి అంజి, కట్ల సైదు లు పాల్గొన్నారు.

# డిఎస్‌పిని కలిసిన బిసి సంఘం నాయకులు

*నల్లగొండ ఆగస్ట్ 3 ప్రభాతవార్త*

నల్లగొండ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన మామిళ్ల శ్రీధర్‌రెడ్డిని గురువారం బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, నిరుద్యోగ జాక్ చైర్మన్ పాల్వాయి రవి, బిసి నాయకులు రాజుల శ్రీనివాస్‌యాదవ్, ఎంపిటిసి సుక్క సైదులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*అనంతగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అనంతగిరి చౌరస్తాలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని ఆదేశించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉన్నా కూడా రైతుల మీద అభిమానాన్ని చాటుకుని తక్షణంగా రూ. 19 వేల కోట్లను విడుదల చేసి రైతుబంధు తరహాలో సెప్టెంబర్ 2వ తేదీ వరకు లక్ష రూపాయలలోపు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం రైతుల గుండెల్లో ఆనందోత్సాహాలను నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు,



సమన్వయ కమిటీ సభ్యులు చిలకమూడి విశ్వేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, గుగులోతు శ్రీనివాస్, లక్ష్మాల వెంకటప్పయ్య, మారేపల్లి చార్లెస్. కొల్లు సుబ్బారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల రహిత సమాజానికి కృషి చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ నులి పురుగుల రహిత సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 1-19 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వాడాలన్నారు. చాకిరాల, సిరిపురం గ్రామాల్లో కూడా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, ఎంపిడివో యర్రయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి, ఎంపీవో లింగారెడ్డి, సిరిపురం ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, సిఆర్‌పి నందిగామ రామారావు, ఉపసర్పంచ్ నసీమా, తహసీల్దార్ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ తదితరులు పాల్గొన్నారు.

## వరద భాదితులను ఆదుకోండి

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*




సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరద భాదితుల సహాయార్థం మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం పార్టీ నాయకులు విరాళాలు వసూలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ మాట్లాడుతూ భారీ వర్షాలతో నష్టపోయిన భాదిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వారి సహాయార్థం విరాళాలు వసూలు చేసి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె సయ్యద్ హుస్సేన్, అనంతుల కృష్ణయ్య, నాగరాజు, సుభాని, వెంకన్న, లచ్చయ్య, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*



2023-24 సంవత్సరానికి గాను మండల పిఆర్‌టియు ఆధ్వర్యంలో గురువారం నడిగూడెంలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. మండల అధ్యక్షుడు కాంపెల్లి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు సమక్షంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పిఆర్‌టియు అతి పెద్ద సంఘమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు నరేష్, వీరబాబు, ఖలీల్ అహ్మద్, సామినేని శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, శరత్‌బాబు, శౌరి, బ్రహ్మానందం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

*మునగాల, ఆగస్టు 3 ప్రభాతవార్త*



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల పరిధిలోని 1-19 సంవత్సరాల్లోపు విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యాధికారి రవీందర్ గురువారం స్థానిక కెజిబివి పాఠశాలలో విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. ఈ రోజు అనివార్య కారణాల వలన ఆల్బెండజోల్ మాత్ర మింగని వారు 10వ తేదీన నిర్వహించే మాప్ అప్ రౌండ్‌లో మాత్రలు మింగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నులి పురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త*

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1-19 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన విద్యార్థులకు ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించండి అనే నినాదంతో మాత్రలు వేసుకోవాలి అన్నారు. నేడు మాత్రలు వేసుకోని విద్యార్థులకు ఈ నెల 10వ తేదీన తిరిగి మాత్రలు వేస్తామని తెలిపారు. నులిపురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ సిబ్బంది సురేంద్ర, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## అర్హత కలిగిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



అర్హత కలిగిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాబిన్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అవుట్ సోర్సింగ్ కార్మికులను జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరిల వారీగా విభజించి అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు రావాల్సిన ఏరియర్స్, కొత్త యూనిఫామ్‌లు, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అబ్బు, కొమ్ము నాగేశ్వరరావు, లింగమ్మ, ధనమ్మ, వెంకటేశ్వర్లు, కుడుముల గోపి, దేవికా, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

*కోదాడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి పిలుపు మేరకు విద్యా సేవ, ప్రకృతి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక నయానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వేపచెట్లు నాటి ట్రీ గార్డులను అమర్చారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని ఎదుర్కోవాలంటే విద్యార్థులందరూ మొక్కల పెంపకాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, పబ్బా గీత, యాదా రాణి, జగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్, చల్లా లక్ష్మీనర్సయ్య, దేవరశెట్టి శంకర్‌రావు, శ్రీరంగం లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మపాలే అమృతం

*నడిగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కోదాడ ఐసిడిఎస్ సిడిపివో పారిజాత పాల్గొని మాట్లాడారు. అమ్మ పాలు అమృతం అన్నారు. అడగకుండానే పసి పిల్లల ఆకలిని అర్థం చేసుకుని పాలిచ్చేది అమ్మ అన్నారు. తల్లి పాల ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, డాక్టర్ హరినాథ్, వైద్య సిబ్బంది రాధ, మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

గరిడేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలంలోని అప్పన్నపేట గ్రామశివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు కాలపంగు కళ్యాణ్(25) మృతి చెందినట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి గురువారం తెలిపారు. బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ధనుంజయ్ అనే వ్యక్తి చనిపోగా కళ్యాణ్‌కు కూడ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం చనిపోయినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. ఈసంఘటనలో రెండు ద్విచక్రవాహనాలపై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా చనిపోయారని తెలిపారు. దీంతో రెండు కుటుంబాలలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం చనిపోయిన వ్యక్తి ధనుంజయ్ మిర్యాలగూడ పట్టణానికి చెందినవారు కాగా కళ్యాణ్ ది చిలుకూరు మండలం బేతవోలు గ్రామమని ఆయన తెలిపారు. ఈసంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## నులి పురుగుల మాత్రలు తప్పకుండా వేసుకోవాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



నులి పురుగుల నివారణ మాత్రలను 19ఏండ్లలోపు వారందరూ తప్పకుండా వేసుకోవాలని ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ఎస్‌పి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, బిసి గురుకుల, కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మందులను వేసుకుంటే చిన్నారుల్లో ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. పిల్లలు చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, అపరిశుభ్రతతో నులిపురుగులు ఏర్పడతాయిన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ప్రభుత్వం ఈమాత్రలను విద్యార్థులకు వేయిస్తుందన్నారు. నులి పురుగుల మాత్రలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రవి, బేబీ, లలిత, ఆశా వర్కర్లు, యాదమ్మ, ధనమ్మ, సుజాత, ధనలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నారాయణపురంలో బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బిజెపి నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను అందించాలని డిమాండ్ చేస్తే క్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ, ఆత్కూరి గిరి, ఉప్పల లింగస్వామి, భిక్షపతి, నందగిరి జగత్, సుర్వి రాజు, చిక్క స్వామి, భాస్కర నర్సింహా, యాదయ్య, కిరణ్, శ్రీను, బూన శ్రీను, భాస్కర్, మల్లేశం, చంద్రయ్య, గూడూరు మంజునాథ్‌రెడ్డి, నాగరాజు, సుర్వి కిరణ్, బద్దం కిరణ్, మధు తదితరులున్నారు.

# వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

గరిడేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో గురువారం జరిగిన మండల వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వికలాంగు లకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకుని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయించాల న్నారు. వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ కోసం ప్రతిపక్ష పార్టీలన్నీ సహకరించాలని కోరారు. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న వికలాంగుల సమస్యలను చట్టసభలో ప్రశ్నించే అవకాశంలేకుండా పోయిందని, వికలాంగుల సమాజానికి ప్రతినిధిగా చట్టసభల్లో ఉండాలంటే అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో వికలాంగుల అభ్యున్నతికోసం ప్రభుత్వం 15లక్షలతో వికలాంగుల బంధు పథకాన్ని ప్ర వేశపెట్టాలని కోరారు. పంచాయతీరాజ్ మంత్రి తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే సవరించి గ్రామపంచాయతీలో వికలాంగులను కో ఆప్షన్ సభ్యులుగా నియమించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన నిత్యవసర వస్తువులను దృష్టిలో ఉంచుకుని వికలాంగులకు పింఛను పదివేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వందశాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి వికలాంగునికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు. వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమ ంలో సంఘం నాయకులు గుర్రం నరేష్, అమరారపు సైదులు, నార్ల గుర్వయ్య, పెండెం పుల్లయ్య, మహిళా నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు సహకరించాలి : వైద్యాధికారి ఇందిర

బీబీనగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త

నులి పురుగుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కొండమడుగు వైద్యాధికారి ఇందిరా పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగులు ఒకటి నుంచి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు వచ్చే అవకాశం ఉందని, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించి నులి పురుగుల నివారణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచ కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచ రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కె.అలివేలు, వైద్య సిబ్బంది రాణి, ప్రవీణ్, విజయశ్రీ, రమేష్, సునిత, సరిత, లావణ్య, బాలమణి, రహీమున్నిసాబేగం, అనూష, అమల తదితరులున్నారు.



అన్నంపట్లలో..

మండలంలోని అన్నంపట్ల గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కవిత, ప్రధానోపాధ్యాయులు ఎలుగు లింగయ్య, అంగన్‌వాడి టీచర్ ధనలక్ష్మీ తదితరులున్నారు.

## రైతు సంక్షేమం ఘనత సిఎం కెసిఆర్‌దే

### పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు

కట్టంగూర్, ఆగస్టు 3, ప్రభావార్త



తెలంగాణలో రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతుల పక్షాన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పిఎసిఎస్ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ నూక సైదులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, రైతుబంధు రైతు బీమా రైతులకు వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరువల్లే తెలంగాణలో రైతు రుణమాఫీ ఆలస్యమైందన్నారు. వచ్చేఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పిఎసిఎస్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వైస్ చైర్మన్ నంద్యాల వెంకటరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, గాజుల బుచ్చమ్మ, కట్టా జానకిరెడ్డి, నిమ్మల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి తహాశీల్దార్‌గా షేక్ జమీరొద్దీన్

మాడ్గులపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండల తహాశీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా షేక్ జమీరొద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న ఎదుళ్ల అర్చన బదిలీపై వెళ్లడంతో ఇప్పటివరకు నాయబ్ తహాశీల్దార్‌గా ఉన్న శివశంకర్ ఇంచార్జి తహాశీల్దార్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల తహాశీల్దార్‌గా పనిచేస్తున్న షేక్ జమీరుద్దీన్‌ను మాడ్గులపల్లి తహాశీల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా నూతన తహాశీల్దార్ శివశంకర్ ఆర్ఐలు అక్తర్ అలీ, రేణుక, కార్యాలయ సిబ్బంది, సత్యవిజయలక్ష్మీ, క్రిష్టయ్య, నరేష్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల ప్రాథమిక పాఠశాలలో నులి పురుగుల నివారణ వారోత్సవాల్లో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచ సికిలమెట్ల శ్రీహరి, డా॥జోష్నాదేవి, రవీనా, సిహెచ్‌సి చంద్రశేఖర్, హెచ్ఎం అశోక్‌రెడి, అశోక్, బసవరాజ్, లక్ష్మీ, పుష్ప, కవిత తదితరులున్నారు.

# నిరుపేద ముస్లింలకు వక్ఫ్ భూములలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*నల్లగొండ ఆగస్ట్ 3 ప్రభాతవార్త*

నిరుపేద ముస్లింలకు వక్ఫ్ భూములలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ అన్యాక్రాంతమవుతున్న ఆక్రమణలకు గురవుతున్న వక్ఫ్ బోర్డు ఆస్తులు పేదలైన ముస్లిం సమాజ శ్రేయస్సు కోసం ఉంచాలని పేర్కొన్నారు. ఇవి పేద ముస్లింలకు చెందకుండా అన్యా క్రాంతమవుతు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్తుల లీజును ముస్లింలకు మాత్రమే ఇవ్వాలని, ఆక్రమణకు గురైన వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులపై వస్తున్న ఆదాయంలో పేద ముస్లిం, వితంతువులకు ప్రతినెల పెన్షన్ ఇవ్వాలన్నారు. పాత భాస్కర్ టాకీస్‌లో గల వక్ఫ్‌బోర్డు స్థలంలో కమ్యూనిటి హాల్, కమ్యూనిటి హెల్త్‌సెంటర్ నిర్మాణం వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్‌ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ షేక్ చాంద్ పాషా, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మహ్మద్ నజీర్, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ జావిద్ అలీ, నిరసన కార్యక్రమానికి బహుజన యువ శక్తి సమితి రాష్ట్ర అధ్యక్షులు పెరిక అభిలాష్, టౌన్ ప్రెసిడెంట్ కొండా అభినవ్, రషీద్‌భాయ్, సొహెల్, అబ్దుల్ రసాద్, ముంతాజ్, మొబిన్ తదితరులు మద్దతు తెలిపారు.







## రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**జడ్పీటిసి తరాల బలరామ్**

*కట్టంగూర్, ఆగస్టు 3, ప్రభావార్త*



రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు లక్ష రూపాయలు లోపు రుణమాఫీని చేశారని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఈమేరకు రైతు వేదికలో గురువారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులుతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటిసి తరాల బలరామ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సాధికారత సాధించి, ఆర్థికంగా ఉన్నతంగా సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్ష పాతిగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైసన మండల కన్వీనర్ గుండగోని రాములు, బిఆర్ఎస్ నాయకులు బొల్లెద్దు యాదయ్య, గాజుల బుచ్చమ్మ, చౌగోని జనార్ధన్, పెద్ది బాలనర్సింహాగౌడ్, ఊట్కూరి శంకర్, వడ్డె ఎసి సైదిరెడ్డి, నకిరెకంటి నర్సింహ, గాదెపాక కన్నయ్య, జిల్లా యాదగిరి, అంతటి శ్రీను, రేకల భిక్షం, వెంకట్‌రెడ్డి, కొండ యాదయ్య, మల్లెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

**- సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

*నల్లగొండ ఆగస్ట్ 3 ప్రభాతవార్త*

భూపాలపల్లి ములుగు జిల్లాల్లో వరద భీభత్సానికి నిరాశ్రయులైన పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం రూ. 2వేలకోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వరద బాధితుల సహాయార్థం ఒక రోజు విరాళా సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాలకు గ్రామాలు వరదలో మునిగిపోయి అనేక మంది మరణించారని, పశువులు, గేదెలు మరణించి అనేక విధాలుగా నష్టపోయిన బాధితులకు సీపీఎం అండగా ఉంటుందని తెలిపారు. ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన వస్తువులు, బట్టలు, విరాళాలు సిపిఎం రాష్ట్ర కమిటీ ద్వారా భూపాలపల్లి, ములుగు జిల్లాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణకుమారి, కోట్ల అశోక్‌రెడ్డి, ఎండి. ఇక్బాల్, సాజిద్, దండంపల్లి సైదులు, నకిరెకంటి సుందరయ్య, పల్లె నగేష్, నకిరెకంటి సత్తయ్య, పి. రాములు, దశరథ పాల్గొన్నారు.



## విద్యార్థినులకు షీటీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన

*కట్టంగూర్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కలాబృందం, షీటీమ్స్ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు, ఈవ్‌టీజింగ్, సామాజిక మాధ్య మాలపై చక్కటి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్య క్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఆర్. జ్యోతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కట్టంగూర్ పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాజాత బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ రైతులకు వరం

**....పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి**

*దేవరకొండ,3ఆగస్టు,ప్రభవాతవార్త:*

రైతులకు రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేయడం రైతులకు వరం అని .పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో పిఏసిఎస్ కార్యాలయం వద్ద వివద మండలాల పిఏసిఎస్ చైర్మన్‌లు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ,అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ ప్రకటన చేయడంతో కృతజ్ఞతలు తెలిపారు. 24గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుభీమా, రునమాఫీ దేశంలో, ఏ రాష్ట్రంలో లేదన్నారు. ప్రపంచానికి అన్నంపెట్టే రైతన్నకు ఎలాంటి కష్టం రాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగంలో మరెక్కడాలేని విధంగా పలు సంస్కరణలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ,రైతులకు అండగా నిలుస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలకు తెరలేపుతున్నారని మండపడ్డారు. రైతుల శ్రేయస్సు కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రూ. లక్ష వరకు రైతు రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో రైతుల కష్టాలు దూరం అవుతాయని తెలిపారు. తెలంగాణలో రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. కెసిఆర్‌తోనే రుణమాఫీ సాధ్యమవుతుందని, రైతులంతా కెసిఆర్‌కు రుణపడి ఉండాలని, పంట పెట్టుబడికోసం బ్యాంకుల్లో తీసుకున్న అప్పు రైతులకు భారంగా మారడంతో వారి కష్టాలు గుర్తించి కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. అప్పుకట్టలేని పేద రైతుకుఅండగా నిలిచిన సర్కార్‌ని ఎప్పటికీ మర్చిపోవద్దని, వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్న మహనేత సిఎం కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ రుణమాఫీ వెంటనే అముల పంచాలని వ్యవసాయ శాఖకు ఆదేశాలు జారీ చేయడం హర్షనీయం అన్నారు. వ్యవసాయ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రుణమాఫీతో రైతుల జీవితాలలో వెలుగులు నిండాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిల బెట్టుకున్న మహనేత, రైతుబాంధవుడు కెసిఆర్ అన్నారు. రైతుల సంక్షేమంకోరే నేత రైతు మరోసారి ఓడిపోకుండా రాజుగా నిలబెట్టిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. రుణమాఫీతో రాష్ట్రంలో 70లక్షల మంది రైతులు లబ్ది పొంద నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్‌లు వెలుగూరి వల్లపురెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, ముక్కమల్ల బాలయ్య, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్, గౌని సత్య నారాయణ, పల్లె పర్వతాలు,పాల్గొన్నారు.



## కాందిశికుల భూములను పరిరక్షించాలి : కాంగ్రెస్

*చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం రెవిన్యూలోని 401 ఎకరాల కాందిశీకుల భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం స్వాదీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆద్వర్యంలో గురువారం ఆర్డీఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# మార్బుల్, పాలిష్ స్టోన్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎస్.హరి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ మార్బుల్, పాలిష్ స్టోన్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎస్.హరి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ క్రాంతి, కార్యదర్శిగా దేవ్‌సింగ్, ప్రేమిస్తూ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా దాసరి దేవయ్య నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారిని శాలువాతో పూలమాలతో సత్కరించారు. మంగళవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గం సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఉన్న కార్యవర్గం రద్దు చేసి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ యూనియన్ నిర్ణయించిన రేట్ల ప్రకారం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీను, ఏం. భిక్షం, సైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని పండుగలా మార్చిన సీఎం కెసిఆర్

చిట్యాల రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయం దండగలా మారగా స్వరాష్ట్ర తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు రైతుల కోసం ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి కొనియాడారు. సీఎం కెసిఆర్ రూ. 19 వేల కోట్లతో రుణమాఫీ అమలు పట్ల ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో రైతు సమన్వయ సమితి, బిఆర్ఎస్‌ల ఆధ్వర్య లో రైతు వేదిక ఎదుట సీఎం కెసిఆర్ ఫ్లెక్సీకి బిఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సీఎం కెసిఆర్ రైతు పక్షపాతిగా నెంబర్‌వన్ స్థానంలో నిలిచారన్నారు.



రాబోయే ఎన్నికల్లో రైతులు రైతు సంక్షేమానికి కట్టుబడిన సీఎం కెసిఆర్‌ను మూడోసారి సీఎంగా గెలి పించాలని కోరారు. రైతు హితం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా ఇచ్చిన మాట ప్రకారం రూ. 19 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి గ్రామశాఖ అధ్యక్షుడు పిశాటి రాంరెడ్డి, ఆరూరి ధనుంజయ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, నాయకులు బైకాని నరసింహ, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, బొంతల రామకృష్ణారెడ్డి, గుర్రం జంగయ్య, గోలి శంకరయ్య, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, మేడి స్వామి, గోలి అంజయ్య, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, వరికుప్పల రవి, మహిళలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

# అర్హులైన దళితులకు వెంటనే దళితబంధు ఇవ్వాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత

కేతేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం నల్లగొండ జిల్లాలో అర్హులైన దళితులకు వెంటనే దళిత బంధు ఇవ్వాలని బిజెపి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్సి మోర్చా పిలుపు మేరకు అధ్యక్షులు రాచకొండ గోపి ఆధ్వర్యంలో కేతేపల్లి ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అయితగోని అనిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం అన్ని విధాలా అర్హులైన వారికి చెందేలా సరైన విధి విధానాల ద్వారా అందరికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు తాడోజు నర్సింహచారి, బిజెపి జిల్లా ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి తాటికొండ రాంమ్మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి గోపనబోయిన కృష్ణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు వీరబోయిన నాగయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమ్మెటి విజయలక్ష్మి, కోశాధికారి అయితగోని చంద్రశేఖర్, యస్సి మోర్చా నాయకులు చినేని జాని తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ గ్రామంలోని యాదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటం సత్తయ్య, గోలి గణేష్, ఏనుగు పద్మారెడ్డి, అంతటి శోభరాజు, కర్నాటి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, గోలి మహేష్, కూరాకుల సురేష్, మాస రమేష్, కంచుకొమ్ముల శ్రీను, ఆరూరి నర్సింహ, సుర్కంటి శంకర్‌రెడ్డి, చిరగోని శ్రీశైలం, ఆరూరి పాండు, చెరుకు నరేష్, వీరమళ్ల మల్లేష్, మేడి రాజు, గోలి నరేష్, తాటికొండ సైదులు, దొండ యాదయ్య, గోలి భిక్షమయ్య, వడ్డేపల్లి చింటు, ఎండి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం

కేతేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామం మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బలి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, వార్డు మెంబర్లు సంతోష్‌రెడ్డి, మాదగోని నర్సింహ్మ, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, వంటెపాక రాజు, డి. నాగయ్య, చిర్ర చంద్రయ్య, గాదె రామస్వామి, సూరారపు గణేష్, కె. ఉపేందర్, బయ్య బిక్షం, బయ్య అంజయ్య, డి. లింగయ్య, ఆవుదొడ్డి లింగరాజు, దేవరశెట్టి నాగయ్య, షేక్ జానిమియా, సురారపు చిన చంద్రయ్య, సూరారపు చంద్రయ్య, , సూరారపు పేరవాలు, కుమ్మరి ఉపేందర్, వంటెపాక చినరాజు, కొప్పుల రాజేష్, బొజ్జ జానయ్య, వీరయ్య, బోటి వెంకటయ్య, కొండేటి కృష్ణారెడ్డి, మరియు భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలో ప్రతి హామీ అమలు : కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్



**నకిరేకల్, ఆగస్ట్ 03 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు కర పత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా అమలు చేయబోయే హామీల కరపత్రాలను గడపగడపకు చేరవేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బలి నర్సింహ్మారెడ్డి, సర్వర్ మియా, యూసుఫ్, దీకొండ ధనమ్మ, చనగాని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, సతీష్, నక్షత్, ప్రసాద్, రమాకాంత్, బాస్కర్, ప్రసాద్, మహేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

# వరద భాదితులకు విరాళాల సేకరణ

చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన భాదితులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వరద భాదితులకు సహాయం అందించాలని కోరుతూ సేకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసిన కారణంగా వివిధ జిల్లాలలో నదులు, చెరువులు, ఉప్పొంగి కాలువలు తెగిపోవడం మూలంగా అనేక గ్రామాల్లో రోడ్లు, ఇండ్లు, కూలిపోవడం జరిగిందని పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా సహాయ చర్యలు చేపట్టి భాదితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఆరూరి శ్రీనివాస్, పామనుగుల్ల అచ్చాలు, శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం : ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

**నకిరేకల్, ఆగస్ట్ 03 ప్రభాతవార్త:** తల్లిపాలతోనే పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గర్భిణీ స్త్రీలు, తల్లి పిల్లల సంరక్షణకు ప్రభుత్వం నుండి ఎన్నో సేవలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన భాధ్యత ఉపాధ్యాయులదే: డీఈవో

చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త

పాఠశాలలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకుని పాఠశాలలను కాపాడుకోవాల్సి న భాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు భోధనా సామర్థ్యాలను పెంచుకుని మంచి భోధన చేస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత వచ్చేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పించుకొంటూ సమర్థవంతంగా పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు ఇంచార్జి డైరెక్టర్ జి. మాధవి, ఆర్‌పిలు బొప్పని యాదయ్య, మర్యాద అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఐఈఆర్‌పి బోయ శ్రీనివాస్, సిఆర్‌పి జయకాంత్, జాన్, ప్రవళిక, వరలక్ష్మిలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ప్రకటించడం గొప్ప విషయం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఆగస్ట్ 03 ప్రభాతవార్త :** రైతు రుణమాఫీ వెంటనే చేస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం గొప్ప విషయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షిస్తూ కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# క్షీరాభిషేకాలు



## మోతె మండలంలో

### రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

**మోతె, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలంటూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులందరి పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. రైతులు సంక్షేమంపై చిత్తశుద్ధి కలిగిన పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. గతంలో అనేక పార్టీలు రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టి ఓట్లు దండుకొని వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, కరోనా మహమ్మారితో ఆదాయం లేనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహకరించినప్పటికీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ లక్ష లోపు రుణాలు మాఫీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులందరి పక్షాన రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీ పుష్పరామకోటయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోనుగోటి నరసింహారావు, ఎంపీటీసీలు విద్యావతి వెంకటరెడ్డి, సంజీవరెడ్డి సర్పంచ్‌లు గంగులు, రమేష్, కోటేష్, ఇండ్ల వెంకటేశం, సీతారాములుగౌడ్, దేవయ్య, దోసపాటి నరేష్, సాజ్యానాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేరేడుచర్లటౌన్‌లో



**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు రూ.లక్ష రుణమాఫీని అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నేరేడుచర్లలోని సహకార సంఘ ఆవరణలో రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొణతం సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, కౌన్సిలర్ బాష, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, బిఆర్ఎస్ నాయకులు నందిపాటి హిందుజ, బొడ్డుపల్లి సుందయ్య, బుడిగె చంద్రయ్య, ఇంజమూరి రాములు, కుంకు శ్రీనివాసరావు, టి.శ్రీకాంత్, మారయ్యగౌడ్, షేక్ బషీర్, ప్రతాప్‌రెడ్డి, రాము, నర్సిరెడ్డి, కొప్పు లక్ష్మినారాయణగౌడ్, కొమ్మరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారంలో

**త్రిపురారం, 3 ఆగష్టు, ప్రభాతవార్త:** 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అందులోభాగంగా గురువారం స్థానిక రైతు వేదికలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం ,అభివృద్ధి పెట్టుకుని సాధికారత సాధించి ఆర్థికంగా ఉన్నతంగా సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతిగా ఉంటారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్, ఏఎంసి మాజి చైర్మన్లు కామర్ల జానయ్య, చిట్టిబాబు నాయక్, సర్పంచులు దనావత్ సుశీల్ నాయక్, చిమట మట్టయ్య, ఏఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, ధైద రవి, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, సైదులు, దస్తగిరి, చందు నాయక్, రవి, నాగయ్య, విజయ్, తదితరులు ఉన్నారు.



## మునగాలలో



**మునగాల, ఆగస్టు 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అమలు సంపూర్ణం చేసే దిశగా సర్కారు చర్యలు చేపట్టిందన్నారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో రైతు కుటుంబానికి లక్ష రూపాయలు రుణమాఫీ చేయనున్నట్లు వారు తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు అర్హులైన రైతులకు రుణమాఫీ డబ్బులను ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సొసైటీ అధ్యక్షుడు తొగరు సీతారాములు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి నాగిరెడ్డి, చెన్నారెడ్డి, నవీన్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, గన్నా నర్సింహారావు, దొంగరి శ్రీనివాస్, మునుకుంట్ల లింగయ్య, బి. వెంకటేశ్వర్లు, లంజపల్లి శ్రీనివాస్, సైదా, లింగయ్య, వీరారెడ్డి, పలువురు రైతులు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దిరాలలో

**మద్దిరాల 03 ప్రభాతవార్త**

రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ అని జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ అన్నారు. మండల కేంద్రంలో రైతు రుణమాఫీ పున:ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, గూడ వెంకట్‌రెడ్డి, జిలకర చంద్రమౌళి, నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నల్లగొండలో

**నల్లగొండ ఆగస్ట్ 3 ప్రభాతవార్త**

గత ఎన్నికలలో మేనిఫెస్టోలో చేసిన వాగ్దానం మేరకు రైతులకు రూ.లక్షలోపు రుణమాఫీని 45రోజులలో పూర్తిచేయాలని కెసిఆర్ నిర్ణయించినందున గురువారం నల్లగొండ గడియారం సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల పాలిట పక్షపాతి కెసిఆర్ అని పేర్కొన్నారు. ఇప్పటికే రైతుల కొరకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కెసిఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.లక్ష లోపు రుణాలను 45రోజుల్లో మాఫీ చేయాలని నిర్ణయించడం రైతులకు చాలా మేలు చేస్తుందని తెలిపారు. కెసిఆర్ పాలనలో రైతులు ఆనందంగా ఉన్నారని, దేశంలో రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది కెసిఆర్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. దేశంలో, ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలు రైతుల కొరకు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుపుతున్నారని ఇది రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, సింగిల్ విండోచైర్మన్లు పాశం సంపత్‌రెడ్డి, గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట నాగరత్నం రాజు, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్‌ఖాద్రి, జాన్ శాస్త్రి, మైనం శ్రీనివాస్, లోడంగి గోవర్ధన్, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు భువనగిరి దేవేందర్, సందినేని జనార్ధన్‌రావు, తిప్పర్తి, కనగల్ పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అయితగోని యాదయ్య, మహిళ అధ్యక్షురాలు కొండ్ర స్వరూప, జయప్రదరెడ్డి, గాలి రాదిక, కంచర్ల విజయ తదితరులు ఉన్నారు.



## తిరుమలగిరిలో

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**


రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మండలంలోని తొండ రైతు వేదిక వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ నంకేవల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రైతుల రుణమాఫీతో బ్యాంకులలో రైతులకు అప్పు లేకుండా పోతుందని చెప్పారు. రైతుల కోసం రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, గోపాల్‌రెడ్డి, రామాంజయ, మల్లయ్య, షకీల్, రవిందర్, లింగన్న, దయా యాదవ్, నాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాలలో

**చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త**

రైతులకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. రైతుబాంధవుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతు రుణమాఫీ చేయాలని ఆదేశాలు చేసిన శుభ సందర్భంగా కెటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం పట్టణంలోని రైతు వేదిక వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. దేశంలో మరే ముఖ్యమంత్రి చేపట్టని విధంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతుభీమా తదితర పథకాలు ప్రవేశపెట్టి రైతు కుటుంబాలకు భరోసా కల్పించిన రైతుబాంధవుడు కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, బొబ్బిలి భిక్షంరెడ్డి, గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, దాసరి నరసింహ, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, శీల సత్యనారాయణ, జయారపు శివ, చిత్రగంటి ప్రవీణ్, కన్నెబోయిన శ్రీశైలం, కోనేటి ఎల్లయ్య, ఆవుల ఆనంద్, వరకాంతం నర్సిరెడ్డి, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ రూరలలో



**కోదాడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని ఆదేశించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉన్నా కూడా రైతుల మీద అభిమానాన్ని చాటుకుని తక్షణంగా రూ. 19 వేల కోట్లను విడుదల చేసి రైతుబంధు తరహాలో సెప్టెంబర్ 2వ తేదీ వరకు లక్ష రూపాయలలోపు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం రైతుల గుండెల్లో ఆనందోత్సాహాలను నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం, గీత, ఎరగాని శ్రీను, భిక్షం, శేషు, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, సురేష్, అంబేద్కర్, రంగయ్య, పుల్లారావు, జానీ, బుచ్చయ్య, నరేష్, బాబూరావు, రాములు, పెంటయ్య, నర్సిరెడ్డి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో

**చండూరు 3 ఆగష్టు, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫిని నెలన్నరరోజులలో పూర్తి చేయాలని ఆదేశించిన సందర్భంగా చండూరు రైతు సేవాసహకార సంఘం వద్ద చైర్మన్ కోడి సుష్మ స్థానిక రైతులతో కలిసి గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, కౌన్సిలర్లు తోకల వెంకన్న, కోడి వెంకన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, నల్ల లింగయ్య, సర్పంచ్ నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, నాగిళ్ల వెంకటయ్య, నారపాక శంకర్, బొడ్డు సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## మద్దిరాలలో

**గుర్రంపోడ్, ఆగష్టు 3, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి తెలియజేశారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల 15 రోజుల్లో రూ. 19వేల కోట్లు రైతు రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించిన నేపథ్యంలో నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్‌కుమార్ ఆదేశానుసారం గురువారం గుర్రంపోడ్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు రుణమాఫీ చేయాలని ఆదేశించడం శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, రాష్ట్ర నాయకులు ధైద శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సల్వాది నగేష్, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, బైరి బలరాం, మాజీ ఎంపిటిసి రొండి మల్లయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మేడి లింగయ్య, చంటి, కట్టెబోయిన అశోక్, కున్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, టోని, రవి, యాదయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడలో

**మర్రిగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ సీఎం కెసిఆర్ ప్రకటించినందుకు గాను ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఫ్లెక్సీకి మండల నాయకులు, రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటిలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను గుర్తింపజేశారని కొనియాడారు. రైతులకు రైతుబంధు, రైతుభీమాతో పాటు రుణమాఫీని కూడా అందిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్లు బాలం నర్సింహ, రేణుక వెంకన్న, పందుల రాములుగౌడ్, చైర్మన్ యాదయ్య, కుంభం మాధవరెడ్డి, రంగినేని యాదగిరిరావు, అరకోటి వెంకటేష్, భిక్షం, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## డిండిలో

**డిండి, ఆగష్టు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ లక్ష రూపాయలు ప్రకటించినందున భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు ఉచిత కరెంట్, రైతుబీమా, రైతుబంధు అనేక రైతు అభివృద్ధి పథకాలు తీసుకోబోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు డిండి మండల పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్‌రావు, సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, పీఏసీఎస్ చైర్మన్ మాధవ శ్రీనివాస్‌రావు, డిండి భారాస ప్రధాన కార్యదర్శి పేర్వాల జంగారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను, పాల్గొన్నారు.



## వేములపల్లిలో

**వేములపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త**

రైతుల అభివృద్ధి, సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని వేములపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో వరినాట్లు వేసి వంటపొలాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంపట్ల రైతుల పక్షాన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని, రైతుబంధు, రైతు భీమా రైతులకు వ్యవసాయానికి ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోని రాష్ట్రాలన్నీ సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని, కేంద్రం తీరుతోనే రుణమాఫీ జాప్యమైందన్నారు. తెలంగాణకు ఇవ్వాల్సిన నిధుల విషయంలో కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించడం వల్ల రుణమాఫీ ఆలస్యమైందని రైతులకు మరో 19వేల కోట్ల రుణాలను అందించాల్సి ఉందని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకరెడ్డి ఆధ్వర్యంలో శెట్టిపాలెం, వేములపల్లి, రావులపెంట గ్రామాలలో సిఎం కెసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, మండల రైతుబంధు సమితి కన్వీనర్ మాలి శంకర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మజ్జిగ సుధాకర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఉగ్గే మునీశ్వర్, వందుల జానకిరాములు, యాదగిరి, కానుగు రాములు, పాపిరెడ్డి, వెంకటరమణారెడ్డి, కొలిపాక మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, నవీన్‌రెడ్డి, దశరథరెడ్డి, బొడ్డు సైదులు, బొమ్మగాని మాధవి, వల్లమళ్ల సైదమ్మ, రజిని లక్ష్మీ, పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో

**చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త**


రైతుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసిఆర్ సహాసోపేతమైన నిర్ణయాలు తీసుకుని రైతుల పక్షపాతిగా నిల్చిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి ఆయన గురువారం సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, గిర్కాటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కొత్త పర్వతాలు, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటయ్య, బాలరాజు, లక్ష్మయ్య, సూర, బాలరాజు, కిష్టయ్య, వేణు, మల్లేశం, యాదయ్య, లింగస్వామి, కానుగుల వెంకటయ్య, బాతరాజు లింగస్వామి, ఖలీల్ తదితరులున్నారు.



## చింతపల్లిలో

**చింతపల్లి, 3 ఆగష్టు, ప్రభాతవార్త:**

2018 ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు లక్ష రూపాయలలోపు రుణమాఫి ని ప్రభుత్వం ప్రకటించడంపట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సాధికారత సాధించి ఆర్థికంగా ఉన్నతంగా సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా ఉంటారన్నారు. కరోనాలాంటి ఉపద్రవాలను అధిగమించి కేంద్రప్రభుత్వ సహకరించకున్నా ఎన్ని కష్టాలు వచ్చినా చిత్తశుద్ధితో వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎంపిటిసి శ్రీశైలం, నరేందర్‌రావు, సత్యనారాయణశర్మ, వైనార్టీనాయకులు ఖలేద్, రాగు రామారావు, కిషన్‌రావు, కొండల్‌రావు, గునుకుల రమేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు , రైతులు, పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యవంతులైన శిశువులే దేశానికి సంపద

## ...కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

త్రిపురారం,3ఆగష్టు,ప్రభవాతవార్త:

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్స వాలలో భాగంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే తల్లి(ముర్రు)పాలు పట్టిస్తే ఎ,కె విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయని,కామెర్లురాకపోగా,రోగనిరోధక శక్తివృద్ధితో పాటు తొలి టీకాగా ఉపయోగపడుతుందని అన్నారు.పిల్లల జీర్ణాశయం శుభ్రపరుస్తాయని అన్నారు.అధునాతన సమాజంలో బిడ్డకు పాలిస్తే అందం,ఆరోగ్యం దెబ్బతింటుందనే అపోహలను విడనాడి తొలి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు పట్టడం అవసరం అన్నారు.దీంతో బిడ్డ మానసిక వికాసం పెరగటంతోపాటు ఆరోగ్యంగా ఉంటుందని,అదేవిధంగా తల్లులకు శరీరం సాధారణ ఆకృతికి వస్తుందని, బ్రెస్ట్,అండాశయ క్యాన్సర్ రాదని అన్నారు.గర్భసంచి సాధారణ స్థితికి రావడంతోపాటు,రక్తహీనత నుండి కాపాడుతుందని అన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లికి మానసిక ప్రశాంతత లభించడంతోపాటు, బిడ్డను పెంచే క్రమంలో చక్కటి సర్దుబాటు మనస్తత్వం తల్లులకు వస్తుందని అన్నారు. తల్లిపాలు తాగిన శిశువులు, ఇతరపాలు తాగే శిశువుల కన్నా తెలివితేటలు, మెరుగైన గ్రహణ శక్తి కలిగి ఉంటారని తెలిపారు.తల్లిపాలు సులభంగా జీర్ణమై,శోషించబడి శరీరానికి అందుతుందని, నీళ్ల విరేచనాలు,శ్వాసకోశ వ్యాధులు, అలర్జీల ,ఆస్తమా,తదితర వ్యాధులనుండి రక్షణ కల్పిస్తు ందన్నారు.తల్లికి,బిడ్డకు ప్రేమానుబంధాలు కలుగుతాయని అన్నారు. తల్లిపాల వినియోగంపై గర్భిణీలకు ,బాలింతలకు , వారి కుటుంబ సభ్యులకు అంగన్వాడీ టీచర్లు,ఆశా,ఆరోగ్య,సామాజిక కార్యకర్తలు అవగాహన కలిగిం చాలన్నారు.ఆమె వెంట అంగన్వాడీ టీచర్లు శైలజ,మంగమ్మ,తదితరులు ఉన్నారు.



# కృత్యాధార భోధనతో సత్ఫలితాలు

త్రిపురారం,3ఆగష్టు,ప్రభాతవార్త:

విద్యార్థులకు అర్థవంతమైన , సులభమైన బోధన కృత్యాధారలతో సాధ్యమని,దానితోనే సత్ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో బాలాజి నాయక అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటివిడత ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఆ సందర్భంగా బాలాజినాయక్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధన ప్రక్రియలు రూపొందించి విద్యార్థులు తెలుగు,గణితం సబ్జెక్టులపై పట్టు సాధించేలా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించిందన్నారు.విద్యార్థులకు కత్యాలు తయారు చేసేందుకు బుక్స్ ఇచ్చి ,వాటిని ప్రణాళికాబద్ధం అమలు పరిచేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయి విద్యను అందించే కార్యస్థలాలుగా పాఠశాలను తీర్చిదిద్ది,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,పోషకవిలువలు గల రాగిజావ నాణ్యమైనవిద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించేందుకు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వెంకన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, రిసోర్స్ పర్సన్ మల్లయ్య, మధుకుమార్, ప్రధానోపాధ్యాయులు హనుమాన్ నాయక్ , వంతులు, తదితరులు పాల్గొన్నారు.



## లేబర్‌కోడ్‌తో కార్మికుల హక్కులకు భంగం..ఐక్య కార్మిక సంఘాలు

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మికుల ప్రయోజనాలు నిర్వహిస్తుందని ఐక్య కార్మిక సంఘం నాయకులు అన్నారు. గురువారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఐఎన్‌టియూసి, సిఐటియు, ఎఐటియుసి, బిఆర్‌టియుల ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయా కార్మిక సంఘం నాయకులు డబ్బీకార్ మల్లేష్, అంబటి సోమయ్య, పల్లె దేవేందర్‌రెడ్డి, దుండిగాల అంజయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్రవ్యోల్బణం అదుపు చేయకపోవడంతో కార్మికుల కొనుగోలు శక్తి క్షీణించి అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏళ్ల కాలంలో కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘటితంగా పోరాడాలన్నారు. బిహెచ్‌ఈఎల్‌ని కాపాడుకుండా దేశ సందపను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. దేశాన్ని కుల మత ప్రాంతీయ ద్వేషాలతో రెచ్చగొట్టి, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చాంద్‌పాషా, రాంమూర్తి, సయ్యద్, శ్రీనివాస్‌రావు, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎంలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ అర్.వి కర్ణన్

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటింగ్ యంత్రాల గురించి ప్రతి ఒక్కరూ స్పష్టమైన అవగాహన కలిగియుండాలని జిల్లా కలెక్టర్ అర్.వి కర్ణన్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవిఎం ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలించి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తీరును బిఎల్‌ఓలను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారానే ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ప్రజలకు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిపాట్‌ల గురించి ప్రత్యేకంగా తెలియచేయడానికి పట్టణంలో ప్రదర్శన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వీటిని సందర్శించి ఓటింగ్ ప్రకియ పరికరాల గురించి తెలుసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, తహశీల్దార్ అనిల్, ఆర్ఐలు సత్యనారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొ న్నారు.

## మిర్యాలగూడ




## రైతుబీమా పథకానికి ధరఖాస్తు చేసుకోండి

త్రిపురారం,3ఆగష్టు,ప్రభాతవార్త:

అర్హులైన రైతులందరూ ఈ నెల 5లోగా రైతుబీమా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారిణి ఎల్.స్వాతి కోరారు.స్థానిక రైతు వేదికలో ఆమె మాట్లాడుతూ జూన్ 18 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది 18నుండి 59సంవత్సరాల మధ్య వయసుగల రైతులందరూ పొలం పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు,నామిని ఆధార్‌కార్డు, సెల్ నెంబర్‌లతో కూడిన సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పూర్తిచేసి స్వయంగా రైతులు వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## నూతన తహసీల్దార్‌గా జయశ్రీ

త్రిపురారం,3ఆగష్టు,ప్రభాతవార్త:



నూతన తహసీల్దార్‌గా వజ్రాల జయశ్రీ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేసిన కెసి ప్రమీల నాగర్‌కర్నూలు జిల్లాకు బదిలీకాగా ఆమె స్థానంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా పనిచేస్తున్నన ఆమె ఇక్కడ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,అధికారులు, ఉద్యోగులు, ప్రజల సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనల మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు.


## కృత్యాధార భోధనతో సత్ఫలితాలు

త్రిపురారం,3ఆగష్టు,ప్రభాతవార్త:

విద్యార్థులకు అర్థవంతమైన , సులభమైన బోధన కృత్యాధారలతో సాధ్యమని,దానితోనే సత్ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో బాలాజి నాయక అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటివిడత ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఆ సందర్భంగా బాలాజినాయక్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధన ప్రక్రియలు రూపొందించి విద్యార్థులు తెలుగు,గణితం సబ్జెక్టులపై పట్టు సాధించేలా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించిందన్నారు.విద్యార్థులకు కత్యాలు తయారు చేసేందుకు బుక్స్ ఇచ్చి ,వాటిని ప్రణాళికాబద్ధం అమలు పరిచేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయి విద్యను అందించే కార్యస్థలాలుగా పాఠశాలను తీర్చిదిద్ది,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,పోషకవిలువలు గల రాగిజావ నాణ్యమైనవిద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించేందుకు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వెంకన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, రిసోర్స్ పర్సన్ మల్లయ్య, మధుకుమార్, ప్రధానోపాధ్యాయులు హనుమాన్ నాయక్ , వంతులు, తదితరులు పాల్గొన్నారు.


## పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు

త్రిపురారం, అగస్టు 3 ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు గత 29 రోజులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సిఐటియు మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి అన్నారు. స్థానిక దీక్షాశిబిరాన్ని రెడ్డీస్‌ల్యాబ్ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, రమణ తదితర ప్రతినిధులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం వారిపై నిర్లక్ష్యధోరణిని విడనాడి సమ్మె విరమణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, రమేష్, సత్యనారాయణలతో పాటు పంచాయతీ కార్మిక సంఘం నాయకులు చింతకుంట్ల వెంకన్న, పడిశెల ముత్తమ్మ, శ్రీను, బొజ్జ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి కలక నివారణ కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట టౌన్, ప్రభాతవార్త**

కంటి కలక నివారణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డి.ఎం.హెచ్.ఓ కార్యాలయంలో డి.ఎం.హెచ్.ఓ హర్షవర్ధన్‌కు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలం సీజన్‌తో పాటు విద్యార్థులకు సోకుతున్న కంటి కలక నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి కంటి కలక సోకిన విద్యార్థులను గుర్తించి వారిని ఐసోలేషన్ గదిలో ఉంచి



ప్రభుత్వమే వారికి ఉచితంగా చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండి ప్రవీణ్, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకు హల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

**ఆలేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆలేరు మైనార్టి రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా స్తానిక సంస్తల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి గురువారం సందర్శించి ఆయన మాట్లాడుతూ నూలి పురుగులు అనేవి పేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన జీవులను పోషకాహారం లేకపోవడం శరీరంలో రక్తహీనత బలహీనపడడంతో బరువు తగ్గడం ఏర్పడతాయని, నూలి పురుగులకు నిర్మానులకు తల్లిదండ్రులు ఒక్క సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు మాత్రలు వెయ్యాలని కోరారు. భోజనం చేసే ముందు చేతిలు శుభ్రంగా చూసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ఏసీపీ శివరాంరెడ్డి, వైద్యాదికారులు సత్యవతి, లక్ష్మి, ఆశ వర్కర్ మాధవి, ప్రిన్సిపల్ లలిత, కాలేజ్ కోఆర్డినేటర్ కవిత, స్కూల్ కోఆర్డినేటర్ జ్యోతి, స్టాప్ నర్స్ పర్జానా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం: మాజీ మంత్రి

**ఆలేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. గురువారం రోజున స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతుల పక్షాన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, రైతుబంధు, రైతుబీమా రైతులకు వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. రాష్ట్రాలు అన్ని సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్



పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి, జ్యోతి ప్రవీణ్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్‌పీటీసీ బొట్ల పరమేశ్వర్, సింగల్ విండో డైరెక్టర్ గవ్వల నర్సింహులు, ఆరె మల్లేశం, ఆరే రాములు, బింగి రవి, గుంటి మధుసుదన్, కుమార్, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

**పెన్‌పహాడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడని జడ్పీటీసి మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ సీఎం కెసిఆర్ ప్రకటించినందుకు గాను ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు మండల నాయకులు, రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటిలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను గుర్తింపజేశారని కొనియాడారు. రైతులకు రైతుబంధు,



రైతుభీమాతో పాటు రుణమాఫీని కూడా అందిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సంధ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పొదిల నాగార్జున, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, నాయకులు ఊరుకొండ రాధాకృష్ణ, ఒగ్గు గోపి, దంతాల వెంకటేశ్వర్లు, మీసాల లచ్చయ్య, నారాయణరెడ్డి, గూడపూరి రవి, రెహమాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థితిగతులను అధ్యయనం చేస్తున్న సామాజిక విజ్ఞాన డిగ్రీ విద్యార్థినిలు

**పెన్‌పహాడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త**

గ్రామీణ అనుభవ కార్యక్రమంలో భాగంగా సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైద్రాబాద్‌కు చెందిన బిఎస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ కుటుంబ స్థితిగతులను తెలుసుకుని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి తెలిపారు. గురువారం దూపహాడ్ రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో పాల్గొని పరిశీలించారు. ఈ ప్రక్రియలో విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు, రైతు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత గురించి వెన్ డయాగ్రమ్, చార్టు, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని జనాభా భౌగోళిక ప్రాంతం, నీటి వనరులు, మొదలగు అంశాలపై పై చార్టులో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఆదర్శ్, కిరణ్, గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు,



వ్యవసాయ విస్తరణాధికారి గోపి, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో, ఎపీవో, ఈసీ ఏకస్వామి, కార్యదర్శి విజయ్, రైతులు లక్ష్మీనర్సయ్య, అత్తి శ్రీను, సైదయ్య, స్వర్ణ, శ్రీనివాసరెడ్డి, విద్యార్థినిలు దీపికారెడ్డి, శివాని, శ్రావణి, భాగ్యశ్రీ, దివ్య, వైష్ణవి, మనోజ్ఞ, శ్వేత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ డిస్ట్రీబ్యూటర్‌గా ఐడియా శ్రీనివాస్

**ఆలేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:**




ఉమ్మడి నల్గొండ జిల్లాలో వోడాఫోన్ ఐడియా డిస్ట్రీబ్యూటర్ సమావేశం గురువారం రోజున స్థానిక మనోరమ హోటల్లో సమావేశంలో ఉత్తమ సమాచార సేవలు అందిస్తున్నందుకు గాను ఆలేరు మున్సిపల్ పట్టణానికి చెందిన సముద్రాల ఐడియా శ్రీనివాస్‌కు ఉత్తమ డిస్ట్రిబ్యూటర్ జోనల్ మేనేజర్ పవన్ ప్రకటించి షీల్డ్‌ను అందజేశారని చెప్పారు. అనంతరం ఐడియా శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐడియా ఏరియా సేల్స్ మేనేజర్ గోపి, పరమేశ్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరద భాదితులకు ఆర్థిక సహాయం అందించండి

**పెన్‌పహాడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలు, వరదల మూలంగా అనేక జిల్లాల్లో ఇండ్లు, వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన వారిని ఆదుకునేందుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించడం జరుగుతుందని, ప్రజలంతా పెద్ద మనసు చేసుకుని ఆదరించాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల మూలంగా వేలాది మంది ప్రజలు దిక్కుతోచని స్థితతిలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన భాద్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఇంటింటికి వచ్చే సిపిఎం పార్టీ కార్యకర్తలకు ఆర్థికంగా, వస్తు రూపేనా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వరదల మూలంగా వేలాది ఇండ్లు నేలమట్టం అయ్యాయన్నారు. అనేక మంది ప్రజలు వరదల్లో కొట్టుకుపోయారని, వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, ఆ పార్టీ మండల కకమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, ఒగ్గు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్‌గా మహేందర్‌రెడ్డి

**పెన్‌పహాడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త**



పెన్‌పహాడ్ మండల నూతన తహసీల్దార్‌గా మండడి మహేందర్‌రెడ్డి గురువారం పదవీ భాద్యతలు చేపట్టారు. బుధవారం వెలువడిన ప్రభుత్వ బదిలీల ఉత్తర్వుల మేరకు నల్లగొండ జాల్లా కొండమల్లేపల్లి మండలంలో విధులు నిర్వహించిన మహేందర్‌రెడ్డి ఇక్కడకు బదిలీపై విచ్చేశారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ శేషగిరిరావు యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి రెవిన్యూ సిబ్బంది అభినందలు తెలియజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ భూసంబంధపరమైనటువంటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# గుండ్లు గీయించుకుని నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో బాగంగా 29వ రోజు గురువారం గుండ్లు గీయించుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహా మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, బాలాజీ మల్లేశం, సురేష్, చంద్రయ్య, వెంకులు, భిక్షపతి, అనిత, సుగుణమ్మ, మంజుల, సుశీల, లక్ష్మీ, ఎల్లమ్మ, కరుణాకర్, లక్ష్మీరాజయ్య, కనకయ్య, ఆశీర్వాదం, మల్లమ్మ, ఎల్లయ్య, గణేష్, బుచ్చా నాయక్, బుచ్చు యాదమ్మ, పోచమ్మ, లక్ష్మీ, మంగ, నరసింహులు, లక్ష్మయ్య, కనకయ్య, నరసింహులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తీర్ధం పుచ్చుకున్న పోచంపల్లిలోని పలు రాజకీయ పార్టీ నాయకులు



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి నాయకత్వంలో పోచంపల్లి పట్టణంలోని వివిద పార్టీలకు చెందిన 100 మంది ముదిరాజ్ సంఘం నాయకులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ బిజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డితో కలిసి ఈటెల రాజేందర్ సమవేశంలో మాట్లాడుతూ .. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తున్న మోడీ నాయకత్వంలో పనిచేయాలని, భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి నుండి బిజేపీ పాఈర్టలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త బిజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ చింతల రాంచందర్, ముదిరాజ్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు వనం రాందాస్, ముదిరాజ్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు పోలెంల ముత్యాలు, సభ్యులు సాయిలు, జనార్ధన్, యాదయ్య, భాష్కా, లింగస్వామి, నర్సింహా, అశోక్, లక్ష్మణ్, కుమార్, రాములు, శేఖర్, రాజేష్, జనార్ధన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల తీరుపై ఆగ్రహించిన పంచాయతీ అధికారులు



**వలిగొండ, ప్రభాతవార్త :**

గత 29 రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌లు అమలు పరచాలని విధులను బహిష్కరించి ధర్నా చేయడం విధితమే. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా శిభిరంలో కూర్చున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి పట్టణంలోని దాసారెడ్డిగూడెంలో దారిలో చెత్త కుప్పలు కంపుకొడుతుండడంతో జేసీసీ ట్రాక్టర్‌తో చెత్త తొలగిస్తుండగా సమాచారం తెలుసుకున్న కార్మికులు అక్కడికి చేరుకుని మా పనులు మీరు చేయించవద్దని కార్యదర్శిను, జేసీబీ డ్రైవర్‌ను హెచ్చరించారు. కార్యదర్శి పనులు చేయిస్తుండగా పంచాయతీ కార్మికుడు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించడంతో కార్మికులు అడ్డుకుని ప్రధాన రహదారిపై భువనగిరి - చిట్యాల రోడ్డుపై రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ .. ప్రభుత్వం నిత్యం ప్రజల ఆరోగ్యాలకై తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా ప్రజలకు చాలిచాలని జీతాలతో కష్టపడితే ప్రభుత్వం తగ్గ జీతం అందించాలని ధర్నా చేస్తే ఇలాంటి పనులు అధికారులతో చేయించడం దారుమని అన్నారు. రాస్తారోకో సందర్భంగా ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు తమ సిబ్బందితో చేరుకుని సముదాయించారు. కార్మికులు పోలీసుల కాళ్ళు పట్టుకుని కూడా నిరసన తెలిపి రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగి పంచాయతీ కార్యదర్శి, అధికారులు స్పందించి న్యాయం చేయాలని, పంచాయతీ కార్యదర్శి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో గీతారెడ్డి, ఎంపీవో అంజిరెడ్డిలు కార్యదర్శి, కార్మికులను సముదాయించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పనులను చేయించడం జరుగుతుందని, మీకు అడ్డుపడడం కాదని, అధికారుల ఆదేశాలు అమలు చేయడం నా విధి అని, మీరు అన్యతాభావించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు వడ్డెబోయిన వెంకటేశం, కొండె నర్సింహా, సూరారం మధు, మట్టిపల్లి వెంకటేశం, లింగస్వామి, ఎల్లమయ్య, యాదయ్య, సురేందర్, ఆంజనేయులు, స్వామి, నిర్మల, లలిత, రేణుక, వనజ, లక్ష్మమ్మ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురం చేరుకున్న పద్మశాలియుల రాజకీయ రధయాత్ర



**రాజాపేట ప్రభాతవార్త:**

పద్మశాలియుల రాజకీయ రధయాత్రలో భాగంగా గురువారం రాజాపేట మండలం రఘునాధపురం చేరుకుంది. ఈ రథ యాత్రకు రఘునాధపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు, కుల బాంధవులు ఘన స్వాగతం పలికారు. ఈ రధయాత్ర జాతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్‌రావు, కార్యనిర్వావహక అధ్యక్షులు రామచందర్‌రావు, రాష్ట్ర పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షులు బోళ్ల శివశంకకర్, రాజీకయ విభాగం ప్రతినిధి రచ్చ శ్రీనివాస్, జాతీయ మహిళా అధ్యక్షురాలు వనం దుశంతల, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుటిక రూప, మీడియా విభాగం ప్రతినిధిరాలు ప్రవళిక, ఆల్ ఇండియా మహిళ అడ్వైజర్ అర్షపెల్లి సుజాత, జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బొద్దుల నాగేష్‌కుమార్, కార్యదర్శి బింగి వైకుంతం, కోశాధికారి శ్రీరాం సత్తయ్య, ఉపాధ్యక్షులు ఆడేపు శ్రీశైలంన, పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలి రాజకీయ రధయాత్ర గురించి కుల బాంధవులకు వివరించారు. ఇందులోఓ మన ఓటు మన సీటు మన వాటా ప్రకారం మనకు చట్టసభలలో ఎమ్మెల్యేల, ఎంపీల టికెట్లు ఇవ్వాలని పద్మశాలీయుల రాజకీయ రధయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ మూడవ తారీఖున జరిగే పద్మశాలి శంఖారావం బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, సంఘం అధ్యక్షులు భోగా వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాచకొండ స్వామి, గుర్రం సిద్ధిరాములు, భోగ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బల్ల నరహరి, ప్రధాన కార్యదర్శి బల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

గురువారం జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. అనంతరం యాదగిరిగుట్ట మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. హరితహారం, ఉపాది హామీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తిచేసి, లక్ష్యాలను నెరవేర్చాలని మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# నులిపురుగుల నివారణ చర్యలో భాగంగా విద్యార్ధులకు మందులు పంపిణీ

**భూధాన్‌పోచంపల్లి ప్రభాతవార్త :**



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ వసతి గృహాలలో, ఇంటి వద్ద ఉన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూధాన్‌పోచంపల్లి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఉపాధ్యాయులు అల్బెడజోల్ మాత్రలు మ్రింగించారు. అదేవిధంగా గురువారం హాజరు కానీ విద్యార్ధులకు 10వ రోజున మ్రింగిచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ బాలికల వసతి గృహలో జలాల్‌పూర్ ఉప సర్పంచ్ బాలరాజు, మండల వైద్యాధికారి డా.యాదగిరి, డా.శ్రీవాణి, డా.రంజిత్‌కుమార్, కేజీబీవీ ఎస్‌వో ఇందిరా, ఆరోగ్య కార్యకర్తలు, సుమతి, అనురాధ, మంగ పాల్గొన్నారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.యశోద, డా.యాదగిరి, ఆరోగ్య కార్యకర్తలు లత, జానకి, లక్ష్మణ్,బాబు, హెడ్ మాస్టర్ విజయలక్షిన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని అన్ని ఉప కేంద్రాలలో ఆ కేంద్ర పల్లె దవాఖానా వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వారికి నిర్దేశించిన చోట మాత్రలు మ్రింగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు అరుంధతి, రాజేశ్వరి, సీహెచ్‌వో పోతారెడ్డి పర్యవేక్షించారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్‌యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీకాల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డా.జనార్ధన్, డా.శ్రీనివాసరావు, పశు వైద్యసిబ్బంది ఎన్.శేఖర్, వీ.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎండీ.సంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యం

నూతనకల్ 03 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాల, తాళ్ల సింగారం గ్రామాలలో రైతు వేదికల వద్ద రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్‌కు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, వైస్ ఎంపిపి



జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ పళ్ల వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, సైదిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రాజినేని

డిండి, ఆగస్టు 3, ప్రభాతవార్త:



డిండి మండల కేంద్రానికి చెందిన డిండి టౌన్ బీఆర్ఎస్ మైనార్టి సెల్ అద్యక్షులు రఫీ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం డిండి మండల పార్టీ అద్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాలా జంగారెడ్డి, యూత్ అద్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను, మత్స్య సొసైటీ అద్యక్షులు మేకల కాశన్న, మైనారిటీ సెల్ అద్యక్షులు ఎంఎ కలీం, కోఆప్షన్ మెంబర్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

మోతె, ఆగస్టు 3, ప్రభాతవార్త:



పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మండల వైద్యాధికారి నాగరాజు, డాక్టర్ బిందు అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని, మామిళ్లగూడెం, విభలాపురం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండడానికి పోషకార లోపంతో బాదపడకుండా ఉండడానికి ఈ మాత్రలు వేయించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అంగన్వాడి కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. ఆగస్టు 3 నుండి 10 వరకు మాత్రలు పంపిణీ చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సీత, సూపర్ వైజర్ కమలమ్మ, సర్పంచులు ఎం. అలివేల, యల్లయ్య, వీరస్వామి, ఏఎన్ఎంలు పద్మకుమారి, నాగలక్ష్మీ, ఆశ వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా ధరఖాస్తుకు రేపే ఆఖరు

పెన్‌పహాడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త



ఈ ఏడాది జూన్ 18వ తేదీ వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు, ఇంతకు ముందు రైతు భీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోని రైతులు ఆగస్టు 5వ తేదీ వరకు రైతు భీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి. సందీప్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18-59 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న రైతులు ధరఖాస్తుఫారంతో పాటు పట్టాదార్ పాస్‌పుస్తకం, పట్టాదార్ ఆదార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జీరాక్స్‌లతో ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతు వేదిక కార్యాలయాల్లో ఏఈవోలకు ధరఖాస్తులను పట్టాదారు స్వయంగా అందజేయాలన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం

తిరుమలగిరి 03 ప్రభాతవార్త



మండలంలోని తొండ ప్రాథమిక పాఠశాలలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోని నులి పురుగులను నివారించుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత నివారణ పొందవచ్చుని తెలిపారు. డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని కస్తూరిభా పాఠశాలలో నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ సీజనల్ ద్వారా వచ్చే కండ్ల కలకపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు శిరీష,మురళి, సుష్మిత, శ్రీలత, మాధవి, ధనమ్మ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

శాలిగౌరారం 03 ప్రభాతవార్త



పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, భవాని అన్నారు. గురువారం మండలంలోని ఇటుకలపహాడ్, బాలిశెట్టిగూడెం గ్రామాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాపించాలని దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనివాడీ టీచర్లు ధనలక్ష్మి, రేణుక, అమరావతి, ఆశా వర్కర్లు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టుతో విద్యా ప్రమాణాలు పెంపు

శాలిగౌరారం 03 ప్రభాతవార్త



తొలిమెట్టు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు పెంపుతో పాటు గుణాత్మకమైన మార్పులు వస్తాయని మండల విద్యాధికారి నాగయ్య అన్నారు. మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తెలుగు భాషపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క పురోగతిని పర్యవేక్షించి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సైదులు, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు రాములు, అంజయ్య, వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పాల్‌సింగ్

శాలిగౌరారం 03 ప్రభాతవార్త

మండల తహసీల్దార్‌గా పాల్‌సింగ్ గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జనగాం జిల్లా పాలకుర్తి మండలం తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.



## నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

తిరుమలగిరి 03 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాలలో నులి పురుగుల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ మాట్లాడుతూ మన శరీరంలో ఉన్న నులి పురుగులను ఆల్బెండజోన్ మందులతో నివారించుకోవచ్చుని తెలిపారు. ఆల్బెండజోన్ మాత్రలతో ఏలాంటి ప్రాణ భయం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ, ఆశా వర్కర్స్ శోభ, పూలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

నూతనకల్ 03 ప్రభాతవార్త

పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని అంగనివాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాపించాలని దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. బాలింతలు, కిశోర బాలికలు అంగనివాడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనివాడీ సూపర్‌వైజర్ మంజులత, అంగనివాడీ టీచర్లు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు నులి పురుగుల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, సిహెచ్‌ఓ చరణ్, పంచాయతీ కార్యదర్శి రవిందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంరాజు యాదవ్, హెచ్ఎం రత్నకుమారి, కవిత కేశవరెడ్డి, ఏఎన్ఎం నాగరాణి, వార్డు సభ్యులు మౌలిక, లింగరాజు, భాగ్యమ్మ, సుహాసిని, జానీ, ఆశా వర్కర్లు, అంగనివాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 29వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

జాజిరెడ్డిగూడెం 03 ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 29వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అర్వపల్లిలో గాడిదకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




# సాగర్ ఎడమకాలువకు సాగు నీరు విడుదల చేయాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు తక్షణమే సాగు నీరు విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార ్యవర్గసభు ్యలు, తెలంగాణ వ ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో మాట్లాడుతూ ఆగస్ట్ నెల ప్రారంభం అయినందున ఎడమ కాలువ సాగునీరు ఆధారంగా జీవిస్తున్న రైతాంగానికి నీటి విడుదల జాప్యం వల్ల నాట్లు ఆలస్యమయ్యే పరిస్థితి నెలకొన ్నందున, నాట్లు ఆలస్యమైతే దిగుబడి తక్కువ వచ్చే ప్రమాదం ఉన ్నందున తక్షణమే సాగునీరు విడుదల చేయాలని ఆయన డిమా ండ్ చేశారు. కృష్ణా పరివాహక ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో శ్రీశైలం ప్రాజెక్టకులక్ష క్యూసెక్కులకు పైగా నీరు వస్తున ్నందున నీటి ప్రవాహం ఆశాజనకంగా ఉన్నందున నీటి విడుదల చేయాలని ప్రస్తుత సాగర్ నీటిమట్టం 515 అడుగుల మేర ఉన్నదని గతంలో 490 అడుగులు మాత్రమే ఉన్నప్పటికీ నీరు వి దుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రోజుకు 10 టిఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్టకు వచ్చి చేరుతుందని ఒక వారం రోజులు ఇదే ప్రవాహం కొనసాగితే శ్రీశైలం డ్యాం



పూర్తిగా నిండిపోతుందని శ్రీశైలండ్యాం నిండిపోతే కుడి, ఎడమ కాలువలకు ఒక పంటకు నీరు సరిపోతుందని ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమకాలువకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహా ద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె.మదార ఉన్నారు.

## తల్లిపాలు శిశువుకు బలమైన ఆహారం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త

తల్లిపాలు శిశువుకు బలమైన ఆహారం అని అంగన్వాడి టీచర్ మాలతి అన్నారు. గురువారం పట్టణంలోని దీక్షిత్‌నగర్‌లోని 13వ సెంటర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల వలన పిల్లలకు కలిగే ఉపయోగాల గురించి గర్భిణీలకు, తల్లులకు అవగాహన కలిగించారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు పట్టడం తప్పనిసరి



అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, రమణ, సరస్వతి, గర్భిణీలు, బాలింతలు తది తరులు పాల్గొన్నారు.

## మహాపడావ్‌ను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త

ఈనెల 9న సూర్యపేట కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన మహాపడావ్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఆల్ ట్రేడ్‌యూనియన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోనిమోడీ ప్రభుత ్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, కార్మిక చట్టాల రద్దును ఉప సంహరించుకోవాలని, ప్రతి కంపెనీలో 8 గంటల పని విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, బెల్లంకొండ గురవయ్య, జడ శ్రీనివాస్, పచ్చిపాల ఉపేందర్, కరుణాకర్‌రెడ్డి, రామరాజు, రాము, జాన య్య, ముస్తఫా, వెంకటేశ్వర్లు, సావిత్రి, శివపార్వతి తదితరులు

# సిమెంట్ పరిశ్రమల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మేళ్ళచెరువు ఆగస్ట్ 3 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో గురువారం జరిగిన సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘాల సమావేశంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమల రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలలో కాంట్రాక్టర్లపరిధిలో పని చేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలవారీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ సౌకర ్యం కల్పించాలని, కంపెనీ గుర్తింపుకార్డు ఇవా ్వలని పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, సిమెంట్ పరిశ్రమల కా ర్మికులకు అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ ముఖ్య



బాధ్యులు వట్టెపు సైదు లు, శీలం శ్రీను, ముత్యాలు, ప్రకాశ్, సైదయ్యతోపాటు అని ్న పరిశ్రమల కార్మిక సంఘాల బాధ్యులు, అధిక సం ఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కెసిఆర్

శాలిగౌరారం 03 ప్రభాతవార్త



రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేస్తామన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనపై హర్షవ వ్యక్తం చేస్తూ గురువారం శాలిగౌరారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి సర్వయ్య, వెంకట్‌రెడ్డి, శేఖర్‌బాబు, మహేందర్‌రెడ్డి, సత్తయ్య, వైస్ ఎంపిపి అనిత, శంకర్, సురేష్‌రెడ్డి, రమేష్, వీరబాబు, నరేందర్, నర్స య్య, శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, సకినాల నర్స య్య, వెంకన్న, తీగల వెంకన్న, సురేష్, ఎం.వెంకన్న, జలందర్, కె.మహేష్, కిరణ్, గిరి, బి.రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త



పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ ప్రతినిధుల ను ఎన్నుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం ను ండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. నేటి పరిస్థితులలో భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులు నిరుపేదలకు సేవలందించాలి

మేళ్ళచెరువు ఆగస్ట్ 3 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం నాగుబండి పుష్పావతి పదవీ విరమణ సన్మానసభలోతెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ రాష్ట్ర ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వంటపాక సోమేష్ మాట్లా డుతూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిరుపేదలకు సేవలందించాలని గ్రామాలలో నిరక్షరాస్యతను నిర్మూలించి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. పదవీ విరమణ పొందిన పుష్పావతిని ఘనంగా సత్కరించారు. ఈ కార ్యక్రమాలలో ఈశ్వరమ్మ, దానేల్‌తోపాటు పెద్ద సంఖ్యలో పంచాయితీరాజ్ ఫోర్త్‌క్లాస్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

నేరేడుచర్లరూరల్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె పశు వైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా పంపిణీ కార్యక్రమాన్ని గురువారం జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, పశు వైద్యాధికారి రవినాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవినాయక్ మాట్లాడుతూ 58 ఆవులు, 588 గేదెలు, 108 దూడలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, వైద్యసిబ ్బంది నర్సి ంహాచారి, సబేర, స్వప్న, భాస్కర్, గోపాలమి త్రలు రామయ్య, సైదులు, భుజంగరావు, సాయికృష్ణ, రైతులు నర్సి ంహారావు, సుధాకర్‌రావు, రమేష్, సోములు తదితరులు ఉన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 3 ప్రభాతవార

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వం సందర్భంగా నేరేడుచర్లలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలలో విదా ్యర్థినీ, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బస్తీ దవాఖానా వైద్యాధికారి వంశీకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ రుద్రంగి రవి, స్పందన జూనియర్ కళాశాలలోకరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌రెడ్డిలు మాత్రల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాసరావు, కట్ట మాధవి, వైద్యసిబ్బంది డి.శ్యాంసుందర్‌రెడ్డి, జీఎం.నర్స య్య, హరికృష్ణ, సునీత, పుష్పావతి, గురవమ్మ, ఉపేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పాలిట సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు: పీఏసీఎస్ చైర్మన్

ఆలేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:



రైతన్నల పాలిట సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు అని ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ అన్నారు. గురువారం స్తానిక పట్టణ కేంద్రంలో రైతులకు రుణమాఫీ చేయడంతో రైతుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల అబివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా పునరుద్ధి రంప చేసి చెరువులో నీటితో కళకళలాడేటట్టు చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ హాయంలోనే గ్రామీణ సహకార సంఘాలు ఎంతో అభివృద్ధి చెందాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, ఆలేరు మున్సి పల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పత్తి వెంకటేస్, పాశికంటి శ్రీనివాస్, బీదని మధు, మూర్చాల రమణారెడ్డి, బింగి గణేస్, సింగల్ విండో డైరెక్టర్ బిసు కృష్ణం రాజు, మూర్చాల రమణారెడ్డి, దయ్యాల సంపత్, వస్పరి బాలయ్య, మహిళా మండల అద్యక్షులు కేసకల్లా అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపించాలి: ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి

*మర్రిగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండలంలోని ఎంపిటిసిలు తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో ఎంపిటిసిల పరిధిలో ప్రభుత్వ నిధులను కేటాయించి పనులు నిర్వహించామన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా పార్టీకి చెందిన సభ్యులతో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా మండలాభివృద్ధికి కృషి చేశానన్నారు. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసిలు బిజెపి ప్రలోభాలతో తనపై తిరుగుబావుటా ఎగురవేయడం ఎంత మేరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఏది ఏమైనా నీతి నిజాయితీగా తాను వ్యవహరిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. పదవి ఆకాంక్ష ఉన్న వారు తనను అడిగితే స్వచ్ఛంధంగా పదవిని వదిలేసేవాడినని, లేదా డబ్బు విషయంలో కూడా కావాలనుకుంటే నేరుగా అడిగినట్లయితే ఏదో రకంగా సమకూర్చేవాడినని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎలాంటి సమాచార ం ఇవ్వకుండా పలు విధాలుగా తనపై ఆరోపణలు చేస్తూ గత మూడు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఎవరూ పాల్పడని విధంగా



దుశ్చర్యలకు పాల్పడడం అప్రజాస్వామికమేనని ఆయన అన్నారు. పదవి ముఖ్యం కాదని, ప్రజా శ్రేయస్కరమే నాందిగా ప్రజాప్రతినిధులు గ్రామాలభివృద్ధి కోసం కృషి చేయాలన్నదే తన ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లఫంగి నర్సింహ, మునుగోడు నియోజకవర్గ ఎంపిటిసిల ఫోరం ఉపాధ్యక్షుడు, నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్, నాయకులు కొల్కులపల్లి యాదయ్య, లాలునాయక్, శ్రీరాములు, చైర్మన్ యాదయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ కార్యాలయం ముందు రైతుల ఆందోళన

*మర్రిగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మర్రిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ముందు మండలంలోని రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యపై చేపట్టిన అవిశ్వాసంలో పాల్గొనేందుకు వచ్చిన అధికారులు, డైరెక్టర్లను రైతులు అడ్డుకున్నారు. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలులో అధికారులు, ప్రజాప్రతినిధుల అవినీతి వలన రైతులు నష్టపోయిన రూ. 40 లక్షలను తక్షణమే తమకు అందజేయాలని డిమాండ్ చేస్తూ వందల మంది రైతులు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. విష యాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. జిల్లా సహకార అధికారి వై. రాజేందర్‌రెడ్డి రైతులతో మాట్లాడుతూ తక్షణం జిల్లా జెఏసితో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యపై ప్రవేశపెట్టిన తొమ్మిది డైరెక్టర్లలో ఆరుగురు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానానికి హాజరు కాకపోవడంతో అవిశా వ్యసం వీగిపోయిందని అధికారులు పేర్కొన్నారు. ఏది ఏమైనా ఆదుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల వెతలు వదిలిపెట్టి పదవి కోసం పాకులాడం శోచనీయమని పలువురు మండల రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తల్లి పాలు అమృతం వంటివి

*నిడమనూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త*



తల్లి పాలతో బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, పుట్టిన గంటలో బిడ్డకు ముర్రు పాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని పార్వతీపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలో విటమిన్ ఎ, సి, డి, ఇ, కె, ప్రోటీన్స్, మినరల్స్, కొవ్వులను, చక్కెర పదార్ధాలను బిడ్డకు కావాల్సిన సమతుల్యత పుష్కలంగా ఉంటుందన్నారు. బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాలాగా శక్తిని ముర్రు పాల ద్వారా అందించాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండడంతో నీళ్ల విరేచనాలు, ఇతర వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అంకతి రుక్మిణి, శ్రావణి, అరుణ, అనూష. చాందిని, సత్యవతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం హై కోర్టు స్టే ఆర్డర్


*మర్రిగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త*



ఈ నెల 5న ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ఓటింగ్ జరగాల్సిన సంగతి పాఠకులకు విదితమే. ఈ క్రమంలో ఎంపిపి మెండు మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్ర యించి అవిశ్వాస తీర్మానం జరగకుండా స్టే ఆర్డర్‌ను పొందాడు. ఈ నెల 9 వరకు అవిశ్వాస తీర్మానం జరగకుండా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం సదరు స్టే ఆర్డర్ ఆదేశాల కాపీని దేవరకొండ ఆర్‌డివో శ్రీరాములు, ఎంపిడివో వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ విషయంపై ప్రభాతవార్త ఆర్‌డివోను వివరణ కోరగా ఈ నెల 5న ఓటింగ్ జరగాల్సి ఉండగా హైకోర్టు ఆదేశాల ప్రకారం 9 వరకు ఎలాంటి చర్యలు తీసుకోరాదని, తదనంతరం కోర్టు తీర్పు మేరకు వేచి చూడాల్సిందేనని ఆయన తెలిపారు.

# దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని అర్హులైన దళితులందరికీ దళితబంధు పథకం వర్తింపజేసి అమలు చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య అన్నారు. బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రమోద్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపు మేరకు గురువారం ఎంపిడివో కార్యాలయం ముందు నిరసన చేపట్టి ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత ద్రోహి అని, గత పదేళ్లుగా దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. దళిత బంధు పథకంలో రాజకీయ పార్టీల ప్రమే యం లేకుండా చూసి జిల్లా కలెక్టర్ ద్వారా లబ్ద్ధిదారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి విడతలో జరిగిన ఎంపికలో కమీషన్లు తీసు కుని అవకతవకలకు పాల్పడ్డారని, రాజకీయ ప్రమేయం లేకుండా దళిత బంధు పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి భోగరి అనిల్‌కుమార్, బాకి నర్సింహ, రేగట్టె రుకా న్నగౌడ్, కొత్తపల్లి వెంకట్, ముత్యాల శంకర్‌రెడ్డి, కందుకూరి సుధాకర్, కొత్తపల్లి వినోద్, దుబ్బాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్ శర్మ

*చండూరు3ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు మండల నూతన తహసీల్దార్‌గా జె.శ్రీనివాస్ శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.




# ఆల్బెండజోల్ మాత్రల పంపిణి

*చండూరు3ఆగష్టు,ప్రభాతవార్త:*



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా గురువారం చండూరు మున్సిపాలిటీలో గల 1వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్,స్థానిక కౌన్సిలర్ కోడి వెంకన్న నులిపురుగుల వల్ల కలిగే నష్టాలను తల్లిదండ్రులకు తెలిపి, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంగాన్వాడీ టీచర్ ఆర్‌సునీత, ఏఎన్ఎం సౌజన్య, పిల్లల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*చింతపల్లి,3ఆగష్టు,ప్రభాతవార్త:*



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి హాజరై విద్యా ర్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహమున్నీసాబేగం, వైద్య సిబ్బంది యాదయ్య, ఏఎన్ఎం జయ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## ఎస్సై సంపత్ గౌడ్

*నాగార్జునసాగర్, ఆగష్టు 3, ప్రభాతవార్త:*




మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని నాగార్జునసాగర్ పట్టణ ఎస్సై సంపత్ గౌడ్ అన్నారు. గురువారం సాగర్ కొత్త బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి వాహనదారులు ఎవరైనా మద్యం త్రాగకుండా వాహనాలు నడపాలని కోరారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని వాహనాలు చిన్న పిల్లలకు ఇవ్వకూడదని అన్నారు. చిన్నపిల్లలకి వాహనాలు ఇచ్చినట్లయితే వాహనదారుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నాగారం ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి

**మృతుల కుటుంబాలకు పక్కా ఇళ్లు**

**ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు పరిహారం**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో ఇంటి గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గురువారం మృతి చెందడంతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఆయన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి హుటాహుటిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల పార్థివదేహాల వద్ద నివాళులు అర్పించారు. మృతులు ఒక్కొక్కరికి రూ. 4 లక్షల చొప్పున పరిహారాన్ని మంత్రి ప్రకటించారు. తక్షణ సాయంగా రూ. 75 వేలు మంత్రి స్వంతంగా అందజేశారు. మృతుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చదివించేందుకు కృషి చేస్తానన్నారు. మృతుల కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా గోడ కూలి ముగ్గురు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఉన్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గోడ కూలి మీద పడడంతో అక్కడికక్కడే వారు మృతి చెందారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, తండ్రి, కుమారుడు మృతి చెందడంతో చూసే వారి హృదయాలను కలిచివేసింది. గ్రామంలో జరిగిన సంఘటనను చర్చించుకుని ఆవేదన చెందుతున్నారు.



# టెండర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్



**సూర్యాపేట, ప్రభాతవార్త, :** జిల్లాలో మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎస్.సి, ఎస్.టి, గౌడ కులస్తుల రిజర్వేషన్ల ప్రక్రియను డ్రా పద్ధతి ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎస్సీలకు 10, ఎస్టీలకు 03, గౌడ కులస్తులకు 27 షాపులను కేటాయించడం జరిగిందని తెలిపారు. టెండర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని ఓపెన్ క్యాటగిరిలో 59 షాప్ కేటాయించామన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 2 నుండి 18 వరకు ఉంటుందని తదుపరి 21న తేదిన స్థానిక త్రివేణి ఫంక్షన్ హాలో డ్రా పద్ధతిలో షాపుల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. డ్రా పద్ధతి రోజున వచ్చే టెండర్ దారులకు ఇబ్బంది కలుగకుండా ఆ దిశగా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు అనిత, శంకర్, దయానంద రాణి, అనసూర్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక, విఐపిలు, మైదానంలో త్రాగునీరు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగునీరు పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. అటవీ, వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, పశుసంవర్తక శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ పరిశ్రమల శాఖలను శకటాలు, ఎస్‌సిఎస్‌టి, బిసి గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖలు, అటవీ, సాగు నీటి, పారుదల శాఖ, ఆర్అండ్‌బి ఆయా శాఖలు సాధించిన ప్రగతిని తెలుపుతూ శకటాలు స్టాళ్ళు, ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్‌మెంట్ నుండి రెండుకు మించకుండా, పెద్ద డిపార్ట్‌మెంట్ అయితే గరిష్టంగా ముగ్గురికి మించకుండా ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు డిఆర్‌ఓకు పంపించాలని అన్నారు. మెడికల్, ఎమెర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేట్ ఏర్పాటు చేయాలని ఎస్‌పిడిసిఎల్ అధికారిని ఆయన ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె. శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 'నులి' పెద్దాం రండి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** చిన్నారుల్లో నులిపురుగుల నిర్మూలనకు మాత్రల పంపిణిని జ్యోతిభాపూలె రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌లు ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 2,312 సంస్థల్లో 3,88,222 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించనున్నారని జిల్లా అధనపు కలెక్టర్ జె. శ్రీనివాసులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నులి పరుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్నామని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమికోన్నత, జూనియర్ కళాశాలలో ఈ మాత్రలను 2 నుండి 19 సంవత్సరాల పిల్లలచే మింగిస్తామని ఆయన తెలిపారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర పొడి చేసి నీళ్ళలో కలిపి అందించాలని సూచించారు. 3 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్ర నమిలి చప్పరించి మింగి నీళ్ళు తాగాలన్నారు. ఆహారం తీసుకున్న తర్వాతే ఈ మాత్ర వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిగిలిపోయినవారికి 10 ఆగస్టు 2023న కూడా అల్బెండజోల్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య వైద్య, ఐసిడిఎస్, వాలంటరీ ఆర్గనైజేషన్ సంబంధిత డిపార్ట్‌మెంట్‌లు కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. కొండల్‌రావు, జ్యోతిబాపూలె విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటర్ సఖీనా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. మహ్మద్ జమీర్, వార్డు కౌన్సిలర్లు, ఎడ్ల శ్రీనివాస్, అభిమన్యు, శ్రీనివాస్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ గడ్డపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ, గౌడ్ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం లక్కీ డ్రా ద్వారా మద్యం షాప్‌లు కేటాయింపు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** 2023 25 సంవత్సరాలకు రెండేళ్ళ కాల పరిమితికిగాను జిల్లాలో మొత్తం 155 మద్యం దుకాణాలకుగాను ఎస్సీ, ఎస్టీ, గౌడ్ సామాజిక వర్గాలకు నూతన మద్యం పాలసీననసరించి వారికి రిజర్వేషన్ ప్రకారం జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులు కేటాయించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్‌తో కలిసి కమిటి సభ్యులు ఎక్సైజ్, ప్రొహిబిషన్ సూపరిండెంటెండ్ బి. సంతోష్, ఎస్‌సి అభివృద్ధి అధికారి ఎల్.శ్రీనివాస్, బిసి అభివృద్ధి సంక్షేమ అధికారి ఖాజా నాజిం అలీ, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ అధికారుల సమక్షంలో ఎస్‌సి, ఎస్టీ, గౌడ్ సామాజికి వర్గాలకు రిజర్వేషన్ల ప్రాతిపధికన మద్యం దుకాణాలు, నిర్ధారించేందుకు డ్రా నిర్వహించి మొత్తం 155 ఏ 4 మద్యం షాపులో గౌడ్‌లకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4షాపులు మొత్తం 52 షాపులను రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.సంతోష్ మాట్లాడుతూ ఈనెల 4న మద్యం టెండర్లకు నోటిపికేషన్ జారీ చేయనున్నట్లు, పని దినాల్లో టెండర్ దరఖాస్తులను తీసుకుంటారని ఈనెల 4నుండి 18వ తేది సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈనెల 21న డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. టెండర్ లభించినవారు 21,22 తేదిలలో మొదటి దశ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. నవంబర్ 30న టెండర్ పొందినవారికి మద్యం సరఫరా చేస్తారు. డిసెంబర్ 1న నూతన మద్యం షాపులు ప్రారంభించాల్సి ఉంటుంది.

## నూతన ఎస్ఐగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



**మోతె, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల నూతన ఎస్ఐగా దేగల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండ లంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు పోలీసు లకు సహకరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

నూతనకల్ 03 (ప్రభాతవార్త)

వాహనాలు నడిపే ప్రతి వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్థానిక ఎస్ఐ నరేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వాహనాలు తనిఖీలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తులు అతివేగంగా ప్రయాణించకుండా ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా నడపాలని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకోని వారికి ఫైన్లు విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇందిరమ్మకాలనీ(మిర్యాలగూడరూరల్,ఆగస్టు 3 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఇందిరమ్మకాలనీలోని లిటిల్‌రాకెట్‌స్కూల్‌లో 1 నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగుల కారణంగా శరీర ఎదుగుదలపై ప్రభావం పడుతుందన్నారు. నులిపురుగుల నివారణకు నిర్వహించే అల్బెండజోల్ పంపిణీ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంపి మంజులత, ఆశావర్కర్లు స్వర్ణ, రామశేషు, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుపక్షపాతి కెసిఆర్ : రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త)




2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్షరూపాయల లోపు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని, అందులో భాగంగానే బారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సాధికారిత సాధించి ఆర్థికంగా ఉన్నతంగా సంకల్పంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా ఉంటారన్నారు. ఎన్ని కష్టాలొచ్చినా చిత్తశుద్ధితో వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, సర్పంచ్ దుండిగల యాదమ్మశ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ పిఎసిఎస్‌లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం:** మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ ప్రకటించినందుకు ఆయన చిత్రపటానికి ఎన్‌డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ పత్తిపాటి వెంకటేశ్వర్లు(విటి), డైరెక్టర్లు చిమట వెంకట్రామయ్య, వల్లాల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కర్నె గోవిందరెడ్డి, గొంగడి సైదిరెడ్డితో పాటు సిఐటి మచ్చ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నూతన తహసీల్దార్‌గా బ్రహ్మయ్య

నాగారం 03 (ప్రభాతవార్త)



నాగారం మండల నూతన తహసీల్దార్‌గా వి.బ్రహ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై నాగారం మండల తహసీల్దార్‌గా వచ్చారు. కాగా నాగారం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పనిచేస్తున్న హరిచంద్రప్రసాద్ బదిలీపై తుంగతుర్తికి వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్యకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, డిటి షాహీన్ బేగం, ఆర్ఐ లక్ష్మినర్సింహ్మారావు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నాగారం 03 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేసిన సందర్భంగా మండలంలోని నాగారం, ఫణిగిరి గ్రామాల్లో ఉన్న రైతు వేదికల వద్ద గురువారం బిఆర్ఎస్ నాయకులు సిఎం కెసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్యగౌడ్ మాట్లాడుతూ రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాలమల్లు, రమేష్, కూరం వెంకన్న, చంద్రమౌళి, అంజయ్య, సోమయ్య, సైదులు, మురళి, శేఖర్‌రెడ్డి, సతీష్, సుధాకర్, యాదగిరి, మహేష్, మహేందర్, లాజర్, సత్తిరెడ్డి, రాములు, టి.యాదగిరి, శివశంకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

అడ్డగూడూరు 03 (ప్రభాతవార్త)



అడ్డగూడురు మండల నూతన తహసీల్దార్‌గా ఆమనగంటి శేషగిరిరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా పనిచేసిన దశరథనాయక్ బదిలీపై చిట్యాలకు వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు డిటి సత్యనారాయణ శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఏఎస్ఓ శ్రీనివాస్, సర్వేయర్ వెంకటేష్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ 03 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే ఉచిత నులి పురుగుల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నులి పురుగుల మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాములునాయక్, మండల వైద్య అధికారిణి అశ్రితరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మాణిక్యమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పెన్‌పహాడ్, ఆగస్టు 3 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్థానిక పల్లె దవాఖాన డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను స్థానిక సర్పంచ్ మామిడి వెంకన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నులిపురుగుల నివారణకు ప్రభుత్వం అందించే మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మాత్రల ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్టులు ఉండవలని తెలిపారు. బడి ఈడు పిల్లలందరూ ఈ మాటలను తప్పక వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, గోవింద్, శ్రీనివాస్‌రెడ్డి, ఎఎన్ఎం, నసీమా, ఆశా కార్యకర్తలు సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల వేళ

ప్రభాతవార్త, సూర్యాపేట



రాష్ట్ర శాసనసభ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ లాబీలో కలుసుకుని ఆలింగనం చేసుకున్నారు. పలు విషయాలను మాట్లాడుకున్న అనంతరం శాసనసభ సమావేశాల్లో పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కెసిఆర్

సూర్యాపేట రూరల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త)



తెలంగాణ రైతుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రైతులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని, రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వానికి కెసిఆర్‌కు రైతులెప్పుడూ రుణపడి ఉంటారని ఎంపిపి బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం తెలిపారు. గురువారం మండల పరిధిలోని కేసారం, ఎండ్లపల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్యగౌడ్, రామస్వామి, శ్రీనివాస్, ఉగ్గం మల్లిఖార్జున్ యాదవ్, గోగిరెడ్డి వెంకటరెడ్డి, నూరం లక్ష్మీకాంతరెడ్డి, రామచంద్రాపురం, రత్నాపురం, రామారావు, యెండ్లపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.